సాక్షి 24|7

తూర్పుగోదావరి

సోమవారం 21-8-2017

క్రమశిక్షణ, నియమావళికి అనుగుణంగా పనిచేస్తాం



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియమావళి, పార్టీ క్రమశిక్షణకు లోబడి పనిచేస్తామని కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ తరుఫున పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రమాణం చేశారు. స్థానిక ఎస్వీఎన్ ఫంక్షన్ హాలులో ఆదివారం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులతో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి ఈ మేరకు ప్రమాణం చేయించారు. పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి పట్ల విధేయత, గౌరవంతో పనిచేస్తూ ప్రజాసేవలో చిత్తశుద్ధితో పని చేస్తామని దైవసాక్షిగా ప్రమాణం చేయించారు. అంతకుముందు పార్టీనేతలకు 48 మంది అభ్యర్థులు పరిచయం చేసుకున్నారు. - కాకినాడ

కార్పొరేషన్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి : వివరాలు 9వ పేజీలో...

ఈ పాపం ఎవ్వరిదని...



దారిపక్క చెట్టుకింద
ఆరిన కుంపటి విధాన
మూలుగుతూ...ముసురుతున్న
ఈగలతో వేగలేక...
ఆ అవ్వ....

ముగ్గు బుట్టవంటి తల
ముడుతలు తేరిన దేహం
కాంతిలేని గాజుకళ్లు
తనకన్నా శవం నయం
ఆ అవ్వ....

ఏళ్లు ముదిరి, కీళ్లు కదలి
బతుకంటే కోర్కె సడలి
పక్కనున్న బండరాతి
పగిదిగనే పడి ఉంటూ
ఆ అవ్వ...కన్నుమూసింది.

ఆ అవ్వే మరణిస్తే
ఈ పాపం ఎవ్వరిదని
వెర్రిగాలి ప్రశ్నిస్తూ...
వెళ్లిపోయింది....

ఔను నిజంగానే వెర్రిగాలి ఆ అవ్వ బాధను చూడలేక.. అందరూ ఉండీ అనాథగా ... అచేతనంగా గత పక్షం రోజులుగా చరమాంకంలో... మృత్యువుతో సహవాసం చేసి తనువు చాలించింది..ఆసుపత్రిలో వైద్యం చేయిస్తానని నమ్మించి విజయనగరం జిల్లా నుంచి కారులో తెచ్చి ఈ పండుటాకును రాజానగరంలో విడిచిపెట్టేశారు. అప్పటి నుంచి ఈమె అనాథ ఆశ్రమంలో తలదాచుకుంటూ కన్నుమూసింది.

– వివరాలు 3లో...



గంగమ్మ, గోదారమ్మల చెట్టపట్టాలు

- 16లో

పొరుగు నేతే పవర్ ఫుల్లా



- 'కాకినాడ కదన సారథి'గా మంత్రి ప్రత్తిపాటి
- పార్టీ జిల్లానాయకుల్ని పక్కన పెడుతున్న చంద్రబాబు
- మొన్న ఎమ్మెల్యే వనమాడి, నేడు డిప్యూటీ సీఎం రాజప్ప
- ఆర్థిక మంత్రి యనమలకూ దక్కని ప్రాధాన్యం
- జీర్ణించుకోలేకపోతున్న జిల్లా 'దేశం' శ్రేణులు

సాక్షి ప్రతినిధి, కాకినాడ :

టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు పార్టీ జిల్లానేతల సమర్థతపై నమ్మకం సడలింది. వారితో కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలను గట్టెక్కలేమనుకుంటున్నారు. ఓటమి భయంతో వారిని పక్కన పెట్టేస్తున్నారు. హుటాహుటిన పొరుగు నేతలను రంగంలోకి దించుతున్నారు. నయానో, నజరానాలతోనూ కార్పొరేషన్‌ను దక్కించుకోవాలని చూస్తున్నారు. అయితే.. ఆయన తీరును స్థానిక నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. బయటి వారొచ్చి ఇక్కడ ఏం

- మిగతా 2లో

మీవెంటే నేనూ..



శనివారం నంద్యాల పట్టణంలో వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి తన మద్దతుని ప్రకటిస్తున్న రాజమహేంద్రవరానికి చెందిన ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్ళపు శివరామసుబ్రహ్మణ్యం, చిత్రంలో జక్కంపూడి రాజా తదితరులు. వైఎస్సార్ సీపీలో త్వరలో చేరనున్నట్టు ఈ సందర్భంగా శ్రీఘాకోళ్ళపు ప్రకటించారు.

- వివరాలు మెయిన్‌లో..

An ISO 9001 - 2000 Certified®

పాజిటివ్ హోమియోపతి

100%
నేచురల్ హోమియోపతి



ASK YOUR DOCTOR
ఎలాంటి అనారోగ్య సమస్యకైన "మా డాక్టర్ తో నేరుగా మాట్లాడండి"

92461 84828

క్లినిక్ టైమింగ్స్ 10:30 AM TO 8:00 PM వారంలో 7 రోజులు

ఉచిత కన్సల్టేషన్ కొరకు : 92461 84818

www.positivehomeopathy.com | Follow us on :

నెల్లూరు • విజయవాడ • రాజమండ్రి • వైజాగ్ • తిరుపతి • కర్నూలు • గుంటూరు | కర్ణాటక

శివరాముని రాకతో తూర్పున వైఎస్సార్ సీపీ

మరింత బలోపేతం

- కేసులకు వెరవకుండా ఉద్యమాలు నడిపిన నేత
- కార్మిక, కర్షక సంఘాల సమస్యలపై పోరాడిన చరిత్ర..

తాడితోట (రాజమహేంద్రవరం):

ఏపీ ఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివ రామ సుబ్రహ్మణ్యం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో తన అనుచరులు, మద్దతుదారులతో పార్టీలో చేరేందుకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయన రాకతో పార్టీ మరింత బలోపేతమవుతుందని భావిస్తున్నారు. శివరామ సుబ్రహ్మణ్యం కాంగ్రెస్ పార్టీలో ఎన్.ఎస్.యు.ఐ. విద్యార్థి నాయకుడిగా చురుగ్గా పనిచేశారు. రాజమహేంద్రవరంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా రెండుసార్లు పని చేశారు. ఆ రోజుల్లో టీడీపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర నాయకులను ఆహ్వానించి ప్రజా సమస్యలపై కేసులకు భయపడకుండా ఉద్యమాలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కె. రోశయ్యకు అనుంగు శిష్యుడిగా ఉన్నారు. జిల్లాలో ఆర్య వైశ్యులతో సత్సంబంధాలు కలిగి ఉండి ఆర్య వైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. రాష్ట్ర విభజన సమయంలో జై సమైక్యాంధ్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో జై సమైక్యాంధ్ర పార్టీ తరఫున పోటీ చేయించి ఐదుగురు కార్పొరేటర్లు విజయం సాధించాడానికి ప్రధానకారకుడయ్యారు. వ్యక్తిగతంగా 15,000 ఓట్లు తెచ్చుకొని తన సత్తా చాటారు. ఏపీఐఐసీ చైర్మన్‌గా పారిశ్రామికాభివృద్ధి సాధించేందుకు కృషి చేశారు. గత మూడేళ్లుగా స్తబ్ధతగా ఉన్న ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి, వైఎస్సార్ సీపీలో చేరనుండడంతో ఆ పార్టీ మరింత బలోపేతం కానుం. శుక్రవారం తన మద్దతుదారులు, అనుచరులతో 50 కార్లలో 500 మంది కార్యకర్తలతో నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రచారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్‌ను కలిశారు. ఆయన శ్రీఘాకోళ్లపు శివ రామ సుబ్రహ్మణ్యంను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. త్వరలో రాజమహేంద్రవరంలో పెద్ద బహిరంగ సభ ఏర్పాటు చేసి పార్టీలో చేరతానని చెప్పడంతో బహిరంగ సభ ఏర్పాటు చేసినా తాను వస్తానని శివరామ సుబ్రహ్మణ్యంకు హామీ ఇచ్చారు.

పొరుగు నేతే పవర్ ఫుల్లా

▶ మొదటి పేజీ తరువాయి

చేస్తారని పెదవి విరుస్తున్నారు.

ఒకరి తర్వాత ఒకరికి కళ్లెం..

ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఎన్నికల బాధ్యతల్లో ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే అన్నట్టుగా అధిష్టానం చూస్తోంది. ఎన్నికల్లో ఆయన వలన కలిసొచ్చేదేమీ ఉండదనే అభిప్రాయం కేడర్‌లో కూడా ఉంది. ఇక, పార్టీ పరువును మంట గలిపేశారన్న ఆలోచనతో పంపకాల్లోనే సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావును వ్యూహాత్మకంగా పక్కన పెట్టేశారు. మంత్రుల ద్వారా ఎమ్మెల్యేకు చెక్ పెట్టారు. ఆ మంత్రుల్లో ఒకరైన డిప్యూటీ సీఎం, హోంమంత్రి చినరాజప్పకు తాజాగా షాక్ ఇచ్చారు. అవమానకర రీతిలో ఆయన్ని పక్కన పెట్టినట్టు తెలిసింది. సీట్ల పంపకాల్లో అనుసరించిన ధోరణి పార్టీని కుదిపేయడంతో చినరాజప్పకు అసమ్మతి సెగ తాకింది. ఏకపక్షంగా అభ్యర్థులను ఎంపిక చేశారంటూ అసంతృప్తివాదులంతా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. ఒకవైపు కాపుల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. మరోవైపు నగరంలో పార్టీకి ఆశించినంత పట్టులేదు. ఇంకోవైపు సీట్ల పంపకాల్లో సమతూకం లేకపోవడంతో కొన్ని సామాజిక వర్గాలు దూరమయ్యాయి. ఈ నేపథ్యంలో చినరాజప్పను నమ్ముకుంటే కష్టమన్న అభిప్రాయంతో చంద్రబాబు ఎన్నికల బాధ్యతల నుంచి తప్పించినట్టు తెలిసింది. ఆయన స్థానంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు బాధ్యతలు అప్పగించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాజప్ప ఇకపై వెనకుండి నడవడం తప్ప ముందుండి నడిపించే పరిస్థితి లేదని పార్టీలో చర్చ జరుగుతోంది. కాకపోతే, ఎక్కడి నుంచో వచ్చినచ నేతలు ఇక్కడేం చేస్తారని, పార్టీ పరిస్థితి అలా తయారైందని కొందరు పెదవి విరుస్తున్నారు.

రాజీవ్ గృహకల్పలో
వివాహిత ఆత్మహత్య



ఆత్మహత్యకు పాల్పడిన నాగమణి

తుని (తుని రూరల్) : స్థానిక శ్రీనివాస థియేటర్ సమీప రాజీవ్ గృహకల్పలో వివాహిత నాగమణి(25) సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని పట్టణ ఎస్సై జగన్‌మోహన్‌రావు తెలిపారు. ఆదివారం జరిగిన సంఘటనపై ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు ఎస్సై తెలిపిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. లారీ డ్రైవరైన భర్త లోవరాజుకు నాగమణికి మధ్య మూడు నెలలుగా వివాదం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఉదయం 9.30 గంటల తర్వాత చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తుందన్నారు. ఆమె ఫోన్‌లో ఆ సమయంలో మాట్లాడినట్టు నమోదయ్యిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

‘నన్నయ్య’లో జానపద దినోత్సవం రేపు

రాజరాజనరేంద్రనగరం(రాజానగరం): ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఈ నెల 22న అంతర్జాతీయ జానపద విజ్ఞాన దినోత్సవం నిర్వహించనున్నారు. తెలుగు విభాగం, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)లు సంయుక్తంగా సెమినార్ హాలులో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని వీసీ ఎం.ముత్యాలునాయుడు ప్రారంభిస్తారు. ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ ముఖ్య అతిథిగా పాల్గొంటారని నిర్వాహకులు డాక్టర్ తరపట్ల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా 20 మంది కళాకారులను సన్మానించనున్నట్టు చెప్పారు.

రిలయన్స్ పవర్‌కు జాతీయ భద్రతా పురస్కారాలు



రాష్ట్రపతి నుంచి జాతీయ భద్రతా పురస్కారం అందుకుంటున్న వేణుగోపాలరావు

సామర్లకోట : సామర్లకోట వద్ద ఏడీబీ రోడ్డులో ఉన్న రిలయన్స్ పవర్ ప్లాంటు 2013–14, 2014–15 సంవత్సరాలకు ప్రతిష్టాత్మకమైన జాతీయ భద్రతా (మైన్స్)పురస్కారాన్ని అందుకున్నట్టు సంస్థ ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఢిల్లీలో ఈనెల 17న పురస్కారాలను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా రిలయన్స్ పవర్ సంస్థ హోల్‌టైమ్ డైరెక్టరు ఎన్.న వేణుగోపాలరావు స్వీకరించారన్నారు. అవార్డు ప్రదాన కార్యక్రమంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్రాత్తేయ పాల్గొన్నారని తెలిపారు.

ఆధిక్యంలో చిత్తూరు జట్టు



వైఎస్ రాజారెడ్డి-ఏసీఏ మైదానంలో తలపడుతున్న చిత్తూరు-కృష్ణా జట్లు

కడప స్పోర్ట్స్ : కడప నగరంలో నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల అండర్–16 క్రికెట్ పోటీల్లో చిత్తూరు జట్టు ఆధిక్యంలో కొనసాగుతోంది. 9 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో ఆదివారం బరిలోకి దిగిన కృష్ణా జట్టు 91.3 ఓవర్లలో 150 పరుగులకే ఆలౌట్ అయింది. జట్టులోని సుశాంత్ 32 పరుగులు, పవన్ 22 పరుగులు చేశారు. చిత్తూరు బౌలర్లు కరణ్ 4 వికెట్లు, దీపక్‌రామానుజయ 3, లిఖిత్ కుమార్ 3 వికెట్లు తీశారు. దీంతో 99 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం చిత్తూరుకు లభించింది. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన చిత్తూరు జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 9 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 6 పరుగులు చేసింది. జట్టులోని గౌతమ్ 6 పరుగులతో క్రీజులో ఉన్నాడు. కృష్ణా బౌలర్ మానస్ 1, సుభాని 1 వికెట్ తీశారు. దీంతో రెండోరోజు ఆట ముగిసింది.

విజయం దిశగా తూర్పుగోదావరి జట్టు..

కేఎస్ఆర్ఎం క్రీడామైదానంలో నిర్వహిస్తున్న మరోమ్యాచ్‌లో తూర్పుగోదావరి విజయం దిశగా సాగుతోంది. 108 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బరిలోకి దిగిన తూర్పుగోదావరి జట్టు 118.3 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 282 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. జట్టులోని సూర్యచైతన్య 116 పరుగులు, జశ్వంత్ 56 పరుగులు చేశారు. పశ్చిమగోదావరి బౌలర్లు రూపేష్ 4, జాన్‌రిచర్డ్స్ 2 వికెట్లు తీశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పశ్చిమగోదావరి జట్టు 24 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 57 పరుగులు చేసింది. జట్టులోని కేఎస్ఎన్ రాజు 28 పరుగులు, జాన్‌రిచర్డ్స్ 24 పరుగులతో క్రీజులో ఉన్నారు. కాగా పశ్చిమగోదావరి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 64 పరుగులకే ఆలౌట్ అయిన విషయం తెలిసిందే.

విశాఖ జోరు..

కేఓఆర్ఎం క్రీడామైదానంలో నిర్వహించిన మరో మ్యాచ్‌లో విశాఖ దూసుకువెళ్తోంది. 88 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బరిలోకి దిగిన విశాఖ జట్టు 90.5 ఓవర్లలో 312 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులోని నితీష్‌కుమార్ 110 పరుగులు, రఘురామ్ 38 పరుగులు చేశారు. నెల్లూరు బౌలర్లు అజిత్‌బాబు 4, ప్రసాద్ 2, తౌషిఫ్‌అహ్మద్ 2 వికెట్లు తీశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 27 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసింది. జట్టులోని రోషన్‌పవన్‌కుమార్ 31 పరుగులు చేశారు. విశాఖ బౌలర్ యోగి 3 వికెట్లు తీశాడు. కాగా నెల్లూరు జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు చేసిన విషయం తెలిసిందే. దీంతో విశాఖ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 132 పరుగుల ఆధిక్యం సాధించింది. దీంతో రెండోరోజు ఆట ముగిసింది.

లక్ష్మీపోలవరంలో దళిత నాయకుల నిరసన



మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న దళిత నాయకులు

లక్ష్మీపోలవరం(రావులపాలెం) : దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని గ్రామానికి చెందిన దళిత నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం సెంటర్ వద్ద దళిత నాయకుడు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కప్పల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి వ్యాఖ్యలకు నిరసన ఆయన దిష్టిబొమ్మను రోడ్డు పై దగ్ధం చేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మంత్రి ఆదినారాయణరెడ్డి దళిత వ్యతిరేకి అన్నారు. దళితులు శుభ్రంగా ఉండరని, బాగా చదువుకోరని, రిజర్వేషన్ల ద్వారా ఉన్నత పదవులు పొందుతారని వ్యాఖ్యలు చేయడం దళితులను అవమానించినట్టేనన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా దళితులను అవమాన పర్చేవిధంగా ఎవరైనా దళితుడిగా పుట్టాలని కోరుకుంటారా అని వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కుసుమే రాజ్‌కుమార్, బండి సత్యనారాయణ, కత్తుల పద్మరాజు, కుసుమే రాజశేఖర్, కుసుమే వెంకట్రావు, విప్పర్తి సంపత్‌రావు, తలపాకుల శాంతారావు, తలపాకుల పెదసత్యనారాయణ పాల్గొన్నారు.

ఆస్తి కోసం అత్త హత్య

- ఓ అల్లుడి ఘాతుకం
- స్నేహితుడితో కలిసి గొంతునొక్కి.. మృతదేహాన్ని గోదావరిలో పడేసి పరారు
- పోలీసుల దర్యాప్తుతో భయపడి వీఆర్వో ఎదుట లొంగుబాటు



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రమేష్‌బాబు. పక్కన సీఐ, ఎస్సై, పోలీసులు, నిందితులు



మృతురాలు కాత్యాయని

రాజానగరం : ఆస్తి కోసం అత్త ప్రాణాలు తీసిన అల్లుడి ఉదంతమిది. స్థానిక పోలీసు స్టేషను పరిధిలోని కోలమూరులో జరిగిన ఈ సంఘటన వివరాలను రాజమహేంద్రవరం తూర్పు మండల డీఎస్పీ కె.రమేష్‌బాబు ఆదివారం సాయంత్రం ఇక్కడ విలేకరులకు తెలియ జేశారు.

కోలమూరుకు చెందిన జాగు కాత్యాయని (51) ఈనెల 9 సాయంత్రం ఇంటి నుంచి కొన్ని బంగారు నగలను తీసుకుని తాకట్టు పెట్టేందుకు రాజమహేంద్రవరం వెళ్లి తిరిగి రాలేదని ఆమె భర్త సత్యనారాయణ పదో తేదీన రాజానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆమె మృతదేహాన్ని రాజమహేంద్రవరం గోదావరిలో శనివారం కనుగొన్నారు. కాత్యాయనికి ఉన్న ఆస్తిని ఏవిధంగానైనా కాజేయాలనే దుర్బుద్ధితో ఆమె అల్లుడు కోటి రత్నరాజు, చెరుకూరి అనిల్‌కుమార్ సహాయంతో పథకం వేశాడు. దాని ప్రకారం ఈ నెల 9న కాత్యాయనిని కలుసుకున్న అనిల్ కుమార్ తక్కువ ధరకు ఇంటి స్థలం ఇప్పిస్తానని, అందుకు అవసరమైన మొత్తాన్ని కూడా తానే సమకూరుస్తానంటూ నమ్మబలికాడు. అది నిజమని నమ్మిన కాత్యాయని అదే రోజు సాయంత్రం అనిల్‌కుమార్ కారులో అల్లుడితో కలిసి బయలుదేరింది. గామన్ బ్రిడ్జిపై కారును చీకటి పడేవరకు అటూ ఇటూ తిప్పుతూ కాతేరు పంట పొలాలకు వెళ్లే మార్గంలోనికి పోనిచ్చి అక్కడ ఆపి వెనుక సీటులో కూర్చుని ఉన్న కాత్యాయని గొంతు నొక్కి హత్యాయత్నం చేశాడు. ఈ సమయంలో ఆమె అరుస్తుండటంతో అనిల్‌కుమార్ ఆమె నోరు నొక్కి ఊపిరాడకుండా చేశారు. కొద్దిసేపటికి మరణించిందని గ్రహించిన ఆ ఇద్దరు ఆమె శరీరం పై ఉన్న బంగారు పుస్తెల తాడు, చెవి దుద్దులు, రెండు ఉంగరాలు, నల్లపూసల గొలుసు, చేతి గాజులు, చేతి బ్యాగులోని రూ.2700 నగదును చెరి సమానంగా తీసుకున్నారు. మృతదేహాన్ని కారులోనే గామన్ బ్రిడ్జి పైకి తీసుకుపోయి, నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలో గోదావరిలోకి పడవేసి పరారయ్యారు. ఈ నేపథ్యంలో పోలీసులకు మృతదేహం దొరకడం, విస్తృతంగా గాలిస్తున్నారనే విషయాన్ని గ్రహించిన నిందితులిద్దరు కోలమూరు వీఆర్వో చెక్కా చంద్రకాంతాన్ని శనివారం కలుసుకుని, చేసిన నేరాన్ని అంగీకరించి, పోలీసులకు లొంగిపోయారు. వీరిని సోమవారం కోర్టుకు హాజరుపరుస్తామని డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐ వరప్రసాద్, ఎస్సై రాజేష్ పాల్గొన్నారు.

ఆమె అధ్యాయం ముగిసిపోయింది

- జీవకారుణ్య సంఘంలో కన్నుమూసిన విజయనగరం వాసి
- నెరవేరిన అయినవారి లక్ష్యం



కొమ్మూరి నాగమ్మ

రాజానగరం : జీవిత చరమాంకంలో ప్రేమను పంచాల్సిన బంధువులు నిర్దాక్షిణ్యంగా రోడ్డున పడేస్తే జీవకారుణ్యం ఒడికి చేరిన ఓ వృద్ధురాలు మూడు వారాలు కూడా అక్కడ వారి సేవలు అందుకోకుండా తనువు చాలించింది. సుమారు 80 ఏళ్లు దాటిన కొమ్మూరి నాగమ్మ చేత శరీరంలో ఓపిక ఉన్నంత కాలం సేవలు చేయించుకున్న బంధువులు ఆమె అనారోగ్యానికి గురికావడంతో చికిత్స చేయిస్తానని చెప్పి విజయనగరం జిల్లా, చీపురుపల్లి మండలం, కర్లం గ్రామం నుంచి తీసుకువచ్చి రాజానగరంలోని సాయిబాబా మందిరం వద్ద పంచవటి పక్కన వదిలేసి పోయిన సంగతి విదితమే. నాలుగు రోజుల పాటు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ నరక యాతన పడ్డ ఆమెను సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు వైఎస్సార్‌సీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి సహకారంతో ఈనెల 4న రాజమహేంద్రవరంలోని జీవకారుణ్య సంఘానికి చేర్చారు. 16 రోజులపాటు అక్కడ తనలాగే మరెందరో ఆశ్రయం పొందుతున్న వృద్ధులతో కలిసి ఉన్న ఆమె ఆదివారం కన్నుమూసింది. జీవకారుణ్యం సంఘం ప్రతినిధుల ద్వారా విషయం తెలుసుకున్న రాజానగరం సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు అక్కడకు వెళ్లి ఆమెకు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆమె మృతదేహాన్ని కైలాస భూమికి తరలించారు.

పోలీసులపై చర్యలు తీసుకోవాలి

- భర్తకు చిత్రహింసలపై భార్య డిమాండ్
- రొయ్యల చెరువులో విషం కలిపిన నేరం కేసులో విచారణ తీరుపై ఆందోళన



కాకినాడ ఇన్‌చార్జి డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావుకి వినతి పత్రం అందిస్తున్న బాధితుని భార్య పంపన లోవమణి



చికిత్స పొందుతున్న కనకారావు

కాకినాడ క్రైం: తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అర్ధరాత్రి ఇంటి వద్దనుంచి తన భర్తను ఎత్తుకెళ్లి చిత్రహింసలకు గురిచేసిన పెదపూడి పోలీసులపై చర్యలు తీసుకోవాలని కరప మండలం పెనుగుదురు గ్రామానికి చెందిన పంపన లోవమణి డిమాండ్ చేశారు. తీవ్ర గాయాలతో ఇంటికొచ్చిన భర్త పంపన కనకారావుని స్థానికుల సహాయంతో చికిత్స కోసం ఆదివారం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు ఆమె. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ నెల రోజుల క్రితం కరపలో జరిగిన రొయ్యల చెరువులో విషం కలిపిన సంఘటనలో యజమాని ఫిర్యాదుపై కరప పోలీసులు విచారణ చేపట్టారన్నారు. వ్యవసాయ కూలి పనులు చేసుకుని జీవించే తన భర్త ఈనెల 18వ నుంచి కనిపించకుండా పోవడంతో 19వ తేదీ ఉదయం కరప పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపింది. మధ్యాహ్నం తన భర్త అదృశ్యంపై స్థానికంగా రొయ్యల మేత విక్రయించే షాపు వద్ద నున్న సీసీకెమెరాలో 18వ తేదీ రాత్రి 9.30 గంటల సమయంలో కారులో కొంత మంది వచ్చి దౌర్జన్యంగా తన భర్తను కారులో వేసి ఎత్తుకుపోవడం నమోదు కావడంతో ఈ విషయాన్ని కరప ఎస్సైకి సమాచారం ఇచ్చినట్టు తెలిపింది. దాంతో ఎస్సై సాయంత్రం 4 గంటల సమయంలో తన భర్తను తీసుకొచ్చి రోడ్డుపై పడేసి వెళ్లిపోయాడన్నారు. పోలీసులు కొట్టిన దెబ్బలతో కుంటుతూ ఇంటికొచ్చిన భర్త తనను పెదపూడి పోలీస్‌స్టేషన్‌కి తీసుకెళ్లి రొయ్యల చెరువులో విషం కలిపిన నేరాన్ని అంగీకరించాలని, లేదంటే నిన్ను, నీ కుటుంబాన్ని చంపేస్తామంటూ బూటుకాళ్లతో విచక్షణారహితంగా కొట్టారని చెప్పాడని ఆందోళన వ్యక్తం చేసింది. చేయని నేరానికి తన భర్తను అదుపులోకి తీసుకునే సమయంలో కుటుంబ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా దౌర్జన్యంగా ఎత్తుకెళ్లడంపై అనుమానం వ్యక్తం చేసింది. దోషులను పట్టుకోవాలని, నిర్దోషి అయిన తన భర్తను అక్రమంగా కరప, పెదపూడి ఎస్సైలు ఇరికించేదుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ విశాల్‌గున్నికి ఫిర్యాదు చేయనున్నట్టు పేర్కొన్నారామె. గాయాలతో జీజీహెచ్‌కు వచ్చిన కనకారావుకు ఎమ్మెల్సీ నమోదు చేసి వైద్యం అందించారు.

డీఎస్పీకి వినతి పత్రం

కనకారావుకు జరిగిన అన్యాయంపై పెదపూడి పోలీసులు, సహకరించిన కరప పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర బీసీ సంఘాల ఉద్యమ నాయకులు పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కాకినాడలో ఎస్పీని కలిసేందుకు వెళ్లారు. అక్కడ ఆయన అందుబాటులో లేకపోవడంతో ఇన్‌చార్జి డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావుని కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల ఉద్యమ నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీ నాయకులతో తిరిగిన వారిపై స్థానిక నేతల ప్రోద్బలంతో అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై పెదపూడి ఎస్సై కిషోర్ బాబుని వివరణ కోరగా తాము ఎవర్నీ పోలీస్‌స్టేషన్‌కి తీసుకెళ్లలేదని, కరప పోలీస్‌స్టేషన్‌కి చెందిన వారి విషయంలో తాము ఎందుకు జోక్యం చేసుకుంటామన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు

ఎమ్మెల్యే ఆనందరావు స్వగ్రామం ఎస్.యానాంలో పార్టీకి బ్రహ్మరథం



ఎస్.యానాంలో పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న విశ్వరూప్ తదితరులు



ఎస్.యానాం గ్రామంలో మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

ఉప్పలగుప్తం : అధికార టీడీపీ పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ప్రజా వ్యతిరేక విధానాలు, కక్షసాధింపు చర్యలు రోజురోజుకూ పెచ్చుమీరడంతో నాయకుల కల్లబొల్లి మాటలిక నమ్మలేమని పార్టీని వీడి ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న వైఎస్సార్ సీపీ వైపు మొగ్గుచూపుతున్నారు. ఉప్పలగుప్తం మండలం తీరగ్రామమైన ఎస్.యానాంలో టీడీపీ నుంచి భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు స్వగ్రామమైన ఎస్.యానాంలో వైఎస్సార్ సీపీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు బద్రి బాబ్జీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానం పలికారు. గ్రామానికి చెందిన మత్స్యకార నాయకుడు లంకే శ్రీను నాయకత్వంలో మల్లాడి చంద్రశేఖర్, లంకే కాసుబాబు, దుర్గాప్రసాద్, మణికంఠ, అంగాని ప్రసాద్, శ్రీను, నరసింహస్వామి, సంగాని నరసింహమూర్తి, శ్రీను, కర్రి రమేష్, ఓలేటి రాంబాబు, దుర్గాప్రసాద్ తదితరులు పార్టీలో చేరారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శులు దంగేటి రాంబాబు, చెల్లుబోయిన శ్రీను, బొమ్మి ఇజ్రాయిల్, సంయుక్త కార్యదర్శి పుత్రేవు చందు, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మోటూరి సాయి, జిల్లా అధ్యక్షుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా నాయకులు జోగి రాజా, జిన్నూరి బాబి, పొగాకు శ్రీను, పెట్టా అప్పారావు, ఓలేటి రమణ, అయితాబత్తుల సూరిబాబు, లంకే సహదేవుడు, ఎంపీపీ శిరంగు సత్తిరాజు, పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మోకా రాఘవులు, పార్టీ మండల రైతు, మహిళా, కార్మిక, బీసీ, ఎస్సీ విభాగాల మండల అధ్యక్షులు చిక్కం బాలసుబ్రహ్మణ్యం, పేరిచర్ల వరలక్ష్మి, వి.చినబాబు, చప్పిడి దుర్గారావు, పోతుమూడి కొండబాబు, బడుగు మేరీకుమారి, కోరుకొండ మంగాయమ్మ, వంగా గిరిజాకుమారి, పలచోళ్ల కోటి, బాబ్జీ, ఉండ్రు వెంకటేశ్వరరావు, సరెళ్ల రామకృష్ణ, మెండు సురేష్‌బాబు, నక్కా సంపత్, దొంగ శ్రీను తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ఆలమూరు : పదహారో నంబరు జాతీయ రహదారిలోని చెముడులంక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రంధి వీర రాఘవమ్మ (60) మృతి చెందింది. ఆలమూరు పోలీసుల కథనం ప్రకారం నవాబుపేటకు చెందిన వీర రాఘవమ్మ బంధువుల ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణంలో స్థానిక బస్టాండు సెంటర్‌లో రోడ్డును దాటుతున్నారు. అంతలో రాజమహేంద్రవరం నుంచి రావులపాలెం వైపు వెళుతున్న కారు వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో వీర రాఘవమ్మకు తీవ్ర గాయాలు కాగా ఎన్‌హెచ్ 16 సిబ్బంది ప్రాథమిక చికిత్సను అందించి అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు ఎస్సై పి.దొరరాజు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కార్పొరేషన్‌లో అగ్నిప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు

రాజమహేంద్రవరం క్రైం : మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం తెల్లవారు జామున జరిగిన అగ్నిప్రమాదంపై మున్సిపల్ కమిషనర్ స్పందించారు. మామూలు అగ్నిప్రమాదంగా తేలిగ్గా తీసుకున్న అధికారులు ప్రతిపక్ష కార్పొరేటర్లు వ్యక్తంచేసిన అనుమానాల నేపథ్యంలో ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని, మున్సిపల్ కార్పొరేషన్ ముందు భాగంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే కమిషనర్ విజయ రామరాజు ఆదివారం మున్సిపల్ కార్పొరేషన్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన త్రీటౌన్ పోలీసులకు అగ్నిప్రమాదంలో 17 కంప్యూటర్లు, బీరువాలలో ఉన్న ఫైళ్లు, టేబుళ్లు, సుమారు రూ.2 లక్షల విలువైన సామగ్రి కాలిపోయిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు

బాలలూ...మీ సృజనకు ఆహ్వానం

- డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైట్–2017 అవార్డుల పోటీ
- ఆన్‌లైన్‌లో ఎంట్రీల సమర్పణకు ఈ నెల 31 ఆఖరు తేదీ



ఆన్‌లైన్ వెబ్‌పేజీ

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ అనేది కేంద్ర, సాంకేతిక శాఖకు చెందిన స్వయంప్రతిపత్తి గల సంస్థ. ఇది హనీబీ నెట్‌వర్క్, ఎస్ఆర్ఐఎస్టీ, సీబీఎస్సీ సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నది. 2008 నుంచి ఈ పోటీలను ఈ సంస్థ పర్యవేక్షిస్తోంది. గత తొమ్మిదేళ్ల కాలంలో 201 అవార్డులను ప్రదానం చేశారు. ఈ కాలంలో 1,54,500 ప్రవేశ దరఖాస్తులు వచ్చినట్టు వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు.

విద్యార్థులు, బాలలు తమ సృజనాత్మక సాంకేతిక ఆలోచనలను ఆవిష్కరించేందుకు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్ఐఎఫ్) అవకాశం కల్పిస్తోంది. దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైట్–2017 పేరిట జాతీయ స్థాయి అవార్డులు అందించనున్నారు. ఆ వివరాలు తెలుసుకుందాం.
– బిక్కవోలు

కలాం జయంతిని పురస్కరించుకుని..

ప్రతీ ఏడాదీ అక్టోబర్ 15న అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని పిల్లల సృజనాత్మక, వినూత్న ఆవిష్కరణల దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఆ రోజు ఈ అవార్డుల విజేతలను ప్రకటిస్తారు. అవార్డు పొందిన ప్రాజెక్టులు, ఆలోచనలు, ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుంది.

ఈ అవార్డుల లక్ష్యం..

- ప్రతి విద్యార్థిలో సృజనాత్మకత దాగి ఉంటుంది. దీంతో వారు మౌలిక ప్రశ్నలు వేయడాన్ని ఎందుకు ఆపాలి? పాత ప్రాజెక్టుల ఆలోచనల్లో ఎందుకు ఉండాలి. వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను పెంచి సామాజిక నాయకులుగా ఎదిగేలా చేయాలి.
- వారి కుటుంబాలు, ఇరుగుపొరుగు, అలాగే సామాజికంగా వెనుకబడిన వారి సమస్యలను అంతేగాక నిత్యజీవిత సమస్యలను పరిష్కరించే ఆలోచనలు అభివృద్ధి చేయాలి. అంతేగాక వారు సంప్రదాయక విజ్ఞానాన్ని, విధానాలు నేర్చుకునేందుకు ప్రోత్సాహమివ్వాలి. ఈ లక్ష్యాలతోనే పోటీలు నిర్వహిస్తున్నారు.
- సమాజంలోని వివిధ వృత్తులవారు, ఇతరులు, తమ వినూత్న యంత్రాలు, పరికరాలతో లేదా సృజనాత్మకతతో రోజువారీ సమస్యలను ఎలా పరిష్కరిస్తారో విద్యార్థులు పరిశీలించేలా ప్రోత్సహిస్తారు. నిత్య జీవితానికి సంబంధించి ఏ సమస్యనైనా సొంత సాంకేతిక ఆలోచన, ఆవిష్కరణ ద్వారా పరిష్కరించేలా వారిని సన్నద్ధం చేస్తారు.
- విద్యార్థులు, పిల్లలు తమ కుటుంబ పెద్దల నుంచి లేదా పొరుగు వారి నుంచి సంప్రదాయక విజ్ఞాన విధానాలను పరిశీలించేలా ప్రోత్సహించడం, ఘనమైన వైజ్ఞానిక సంప్రదాయ వారసత్వాన్ని ఒక తరం నుంచి మరో తరానికి అందించడం కార్యక్రమం లక్ష్యం.


పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు

- పోటీల్లో 12వ తరగతి విద్యాస్థాయి వరకు లేదా 17 ఏళ్ల వయసు గల బడిలోని విద్యార్థులు లేదా బడి వెలుపల పిల్లలు పాల్గొనే అవకాశం ఉంది. సైన్సు విద్యార్థులే కాకుండా అందరూ పాల్గొనవచ్చు.
- విద్యార్థులు వారి సొంత సృజనాత్మక ఆలోచనలను, ఆవిష్కరణలను పంపాలి. ఎంట్రీలను ఈ నెలాఖరులోగా అందచేయాలి. అన్ని విద్యా సంస్థల్లోని విద్యార్థులు పాల్గొనవచ్చు. ఒకరు ఎన్ని ఆలోచనలు, ఆవిష్కరణలనైనా పంపవచ్చు. బృందాలుగా కూడా సమర్పించవచ్చు.
- ఈ నెల 31లోపు గడువు తర్వాత వచ్చే ఎంట్రీలను వచ్చే సంవత్సర పోటీలకు పరిగణనలోకి తీసుకుంటారు.

ఆన్‌లైన్‌లో ఎంట్రీలు ఇలా

- నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ ఎన్ఐఎఫ్.ఓఆర్‌జి.ఐఎన్ అనే వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వాలి.
- కనిపించే ముఖచిత్రంలో కింది భాగంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైట్ కాంపిటేషన్స్ అనే కాలం క్లిక్ చేయాలి.
- కనిపించే విండోలో సబ్‌మిట్ బటన్ క్లిక్ చేస్తే అక్కడ ఇగ్నైట్/ఇన్‌స్పైర్ మానక్ అనే ట్యాగ్‌ల్లో ఇగ్నైట్ క్లిక్ చేయాలి.
- అక్కడ మీ వివరాలు, మీ ఐడియా నమోదు చేయాలి. మీ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతాలు అప్‌లోడ్ చేయాలి. పక్కనే ఉన్న క్యాప్చా కోడ్ నమోదు చేసి సబ్‌మిట్ క్లిక్ చేయాలి.
- మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ సందర్శించండి. 2008 నుంచి 2016 వరకూ పొందిన అవార్డులు వారి వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు. దీని ద్వారా పోటీల్లో పాల్గొనే వారికి ఓ అవగాహన ఉంటుంది.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	9,000 – 9,400
కొత్త కొబ్బరి (రెండో రకం)	8,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	10,000
గటగట (వెయ్యి)	6,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9,000
గటగట (వెయ్యి)	5,500
నీటికాయ	
పాత (ముక్కుడు) కాయ (వెయ్యి)	7,800 – 8,000
కొత్త (పచ్చి) కాయ (వెయ్యి)	8,000 – 8,300
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,180
ఒక కిలో	160

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం

గదుల వివరాలు:
ఉచిత గదులు – ఖాళీ లేవు, రూ.50 గదులు – ఖాళీ లేవు, రూ.100 గదులు –ఖాళీ లేవు, రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు, వసంతోత్సవం – ఖాళీ లేవు, ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

ఓం నమో వేంకటేశాయ

ఆక్వా మార్కెట్


వెనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.ల్లో)

20 కౌంట్	620	46–47 〃	360
25 〃	520	50 〃	350
30 〃	450	51–60 〃	330
32 〃	430	63–70 〃	310
40 〃	410	73–80 〃	290
42 〃	390	83–90 〃	270
43–45 〃	370	93–100 〃	250

రావులపాలెం అరటి మార్కెట్

రకం (గెల రూ.ల్లో)	కనిష్ట	గరిష్ట
కర్పూర	150	450
చక్కెరకేళీ (తెలుపు)	150	400
బుషావళి	100	300
బొంత (కూర అరటి)	200	300
అమృతపాణి	200	430
చక్కెరకేళీ (ఎరుపు)	300	600

అన్నవరం సమాచారం



అన్నవరం : సత్యదేవుని ఆలయానికి సోమవారం వచ్చే భక్తులకు దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అరగంట పడుతుంది. ప్రకాష్‌సదన్ సత్రంలో 50, ఇతర సత్రాల్లో వంద గదులు ఖాళీ ఉన్నాయి. స్వామిని ఆదివారం 20 వేల మంది దర్శించుకున్నారు. స్వామి వ్రతాలు 1,771 జరిగాయి. 36 గురు భక్తులు సత్యదేవుని నిత్యకల్యాణం చేయించుకున్నారు. సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ 87 వేల విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.20 లక్షలు ఆదాయం సమకూరింది.

మే హెల్ప్‌యూ ఫోన్ నెంబర్: 08868–239999
రిసప్షన్ ఫోన్ నెంబర్: 08868–238163

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 జనపథం
మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు




హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2

తూర్పుగోదావరి వాతావరణం

గరిష్టం : 30.2° / కనిష్టం : 24.7°

నేడు : తేలికపాటి గాలులతో ఓ మోస్తరు వాన కురవొచ్చు. ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమౌతుంది. గరిష్టం : 31 డి. కనిష్టం: 26 డి.

రేపు : తేలికపాటి గాలులతో ఓ మోస్తరు వాన కురవొచ్చు. ఆకాశం మేఘావృత మౌతుంది. వాతావరణం సౌకర్యంగా ఉంటుంది. గరిష్టం : 32 డి. కనిష్టం : 26 డి.

బుధవారం : పలుసార్లు వాన పడొచ్చు. ఆకాశం మేఘావృమౌతుంది. రోజంతా వాతావరణం హాయిగా ఉంటుంది. గరిష్టం : 31 డి. కనిష్టం : 25 డి.

మధురపూడి విమానాశ్రయ సమాచారం




జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9–20 గంటలకు బయలుదేరి, 10–55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11–20 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరుతుంది.
2వ సర్వీసు : హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలు దేరి, 2–20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2–40గంటలకు బయలుదేరుతుంది.
విచారణ కౌంటర్ 0883, 2487009

స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10–10 గంటలకు బయలుదేరి, 11–05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11–35 గంటలకు పయనమవుతోంది.
2వ సర్వీసు : చెన్నై నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలుదేరి, 2–30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4–15 గంటలకు చెన్నై చేరుతుంది.
విచారణ కౌంటర్ : 0883–2004002

సాక్షి
మన రాజమహేంద్రవరం సిటీ

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సాక్షి రాజమహేంద్రవరం - కోటి రెడ్డి : 9010840011, రాజమహేంద్రవరం సిటీ - శేఖర్ రెడ్డి : 94915 17813, కంబాలచెరువు - గంగాధర్ : 80999 95559, దేవీచౌక్/కల్చరల్ - సుబ్రహ్మణ్యం : 95055 04768, తాడితోట/క్రైం - సోమరాజు : 92908 70253, ఆల్కాట్‌తోట - విశ్వనాథం : 90107 46673, కోటగుమ్మం - వెంకటరావు : 99890 32426, దానవాయిపేట - దానవాయిబాబు : 93912 05745



ఆధ్యాత్మిక వెలుగుకు గ్రహణం

- భాగవత మందిరంపై నిర్లక్ష్యం
- నాడు సందర్శకులతో కళకళ
- నేడు ప్రోత్సాహం కరువై వెలవెల



భాగవత మందిరం

రాజమహేంద్రవరం కల్చరల్ : సుమారు అర్ధ శతాబ్దానికి పైగా అక్కడ నిరంతరం ఆధ్యాత్మిక గ్రంథాల వితరణ కొనసాగింది. నేడు సూర్యా థియేటర్ సందును నాడుజయశ్రీ టాకీస్ వీధిగా పిలిచేవారు. ఆకాశవాణి ద్వారా తెలుగుప్రజలకు చిరపరిచితుడైన ఉషశ్రీకి (పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు) స్వయానా పురాణపండ రాధాకృష్ణమూర్తి తమ్ముడు. ఆయనే భాగవత మందిరం వ్యవస్థాపకుడు.

1960వ దశకంలో..

1960వ దశకంలో పురాణపండ రాధాకృష్ణమూర్తి నాటి జయశ్రీ టాకీస్ రోడ్డులో భాగవత మందిరాన్ని స్థాపించారు. అక్కడికి వచ్చిన సందర్శకులకు దోసెళ్లతో ఆధ్యాత్మిక గ్రంథాలను ప్రసాదంగా వితరణ చేసేవారు. అది లలితా సహస్రనామమో, విష్ణుసహస్రనామమో మరొకటో కావచ్చు. ఎవరైనా సంతోషంగా ఏదైనా విరాళం ఇస్తే పుస్తక ముద్రణకు స్వీకరించేవారు.

నిరంతర ముద్రణ

భాగవత మందిరం ఆధ్వర్యంలో నగరంలోని నాలుగైదు ప్రింటింగ్ ప్రెస్‌లలో నిరంతరం ఆధ్యాత్మిక గ్రంథాల ముద్రణ కొనసాగుతూండేది. ఆయన స్వీయరచనలు హనుమత్ చరిత్ర, సుందరకాండ (వచనం), లలితోపాసనాసర్వస్వం, విరాటపర్వం, భీష్మపితామహ, కల్యాణవాణి, మహాదాత కర్ణ.. ఇలా ఎన్నో పుస్తకాలను భాగవత మందిరానికి వచ్చే సందర్శకులకు ఆయన అందించేవారు. ఆ రోజుల్లో పురాణపండ రాధాకృష్ణ పుస్తకాలు లేని తెలుగువాడి ఇల్లు ఉండేది కాదనే వరకు ఆయన ఖ్యాతి విస్తరించింది. దానవీరశూర కర్ణ సినిమా నిర్మించే సమయంలో మహానటుడు ఎన్టీ రామారావు స్వయంగా ఆయన్ను కలుసుకుని కర్ణుని జీవితవిశేషాలను తెలుసుకున్నారు. అమెరికా వంటి సుదూర దేశాలనుంచి పుస్తకాలు పంపమని ఉత్తరాలు భాగవత మందిరానికి వస్తూండేవి.

కరువైన దాతల ప్రోత్సాహం

పురాణపండ రాధాకృష్ణమూర్తి అనంతరం భాగవత మందిరం నిర్వహణ బాధ్యతలు ఆయన కుమార్తె లక్ష్మీప్రభావతి మీద పడ్డాయి. దాతల ప్రోత్సాహం కరువైంది. ఎన్నో పుస్తకాలను భాగవతమందిరం ఆధ్వర్యంలో అందుకున్న వారు అటు చూడటం మానివేశారు. కనీసం యోగక్షేమాలు కనుక్కువారే కరువయ్యారు. అర్ధశతాబ్దం జ్ఞానకాంతులు వెదజల్లిన భాగవత మందిరం నేడు అంపశయ్యమీదకు చేరుకుంది.

రామరక్షాస్తోత్రం కోటి ప్రతుల ముద్రణ

అర్ధశతాబ్దం కాలంలో దఫదఫాలుగా రామరక్షాస్తోత్రం పుస్తకం కోటి ప్రతుల ముద్రణ పూర్తి చేసుకోగలిగింది. పురాణపండ వద్ద ధనం ఉండి ఈ కార్యక్రమానికి ఆయన పూనుకోలేదు.'ఆంజనేయా: సర్వభారమూ నీదేనయ్యా' అని ఆయన తరచూ అంటూండేవారు. ఆ రోజు మధ్యాహ్నానికి మనీ ఆర్డరో, చెక్కో అందుతూండేది. ఆయన 2009లో కన్ను మూశారు. ఒక పుస్తకం కోటి ప్రతుల ముద్రణకు నోచుకోవడం నేటికీ రికార్డే!

పెట్టుబడికి నిధులు లేవు



ముద్రణావ్యయం విపరీతంగా పెరిగిపోయింది. ముందుగా పెట్టుబడి పెట్టడానికి నాకు అవకాశం లేదు. ఇప్పటికీ ఎందరో సందర్శకులు వచ్చి పుస్తకాలగురించి ఆరాతీస్తూంటారు. నాన్నగారిని తలుచుకోవడం తప్ప చేసేది ఏమీలేకపోతోంది.

– లక్ష్మీప్రభావతి, రాధాకృష్ణమూర్తి తనయ

ఏపీటీఎఫ్ అత్యవసర సమావేశం

కంబాలచెరువు : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఏపీటీఎఫ్) అత్యవసర సమావేశం స్థానిక జేఎన్ రోడ్డులోని కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు జి.చంద్రయ్య మాట్లాడుతూ నగరపాలకసంస్థ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదంలో పాడైన ఉపాధ్యాయ సేవా పుస్తకాలకు బదులుగా డూప్లికేట్ పుస్తకాలను ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వనున్నామన్నారు. కోరుకొండ ఎస్‌కేటీఆర్ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పి.ధర్మరాజుకు స్కూలు అసిస్టెంట్‌గా పదోన్నతి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వై.రామకృష్ణ ప్రసాద్, సీవీఎస్ఎస్ రామలింగశాస్త్రి, వరుఘల అప్పయ్యశాస్త్రి, కేవీవీ.సత్యనారాయణ, పి.ధర్మరాజు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కోటగుమ్మం : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ వి.విజయరామరాజు ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంత ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని, ఏ అధికారి, సిబ్బంది కూడా అనుమతి లేకుండా పరిధి దాటి వెళ్లరాదని ఆదేశించారు.

కుటుంబ విలువలను చెప్పే 'చింత – నిశ్చింత'


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

రాజమహేంద్రవరం రూరల్ : కుటుంబ విలువలు తగ్గిపోతున్న నేటి తరుణంలో 'చింత–నిశ్చింత' పుస్తకం ఎంతో అవసరమని తెలుగు విశ్వవిద్యాలయం పీఠాధిపతి ఆచార్య ఎండ్లూరి సుధాకర్ తెలిపారు. తెలుగురథం నిర్వహణలో ఆదివారం కొంతమూరు గ్రామంలోని విశ్వనాథం అచ్యుత రామయ్య కళ్యాణ మండపంలో విశ్రాంత ఆచార్యులు క్రొవ్విడి పట్టాభి రామారావు రచించిన 'చింత – నిశ్చింత' పుస్తకాన్ని ఆదాయపు పన్నుశాఖాధికారి వీవీఎస్ రామావతారం ఆవిష్కరించారు. ముఖ్యవిశిష్ట అతిథిగా పాల్గొన్న ఎండ్లూరి సుధాకర్ మాట్లాడుతూ నేటి సామాజిక, రాజకీయ, ఆధ్యాత్మిక అంశాలను ఈ పుస్తకంలో క్రొవ్విడి చర్చించారన్నారు. ఆదాయపుపన్ను అధికారి రామావతారం మాట్లాడుతూ ఆధ్యాత్మికం ద్వారానే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.నాగేశ్వరరావు ఈ పుస్తకం పరిచయం క్షుణ్ణంగా వివరించారు. రచయిత పట్టాభి రామారావు మాట్లాడుతూ ఈ నేటి సమాజంలో యువకులు, విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు, మేధావివర్గానికి ఈ పుస్తకం ఒక సందేశం అవుతుందన్నారు. తెలుగురథం అధ్యక్షుడు కొంపెల్లశర్మ, సాహితీ అభిమానులు.. రచయిత పట్టాభి రామారావును సత్కరించారు.

మ్యాన్‌హోల్ మూత వేశారు

సాక్షి ఎఫెక్ట్..

ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో చందన గార్డెన్స్ ఎదురుగా మ్యాన్‌హోల్ మూత తీసి నిర్లక్ష్యంగా వదిలేసిన ఘటనపై 'ఇంత నిర్లక్ష్యమా' పేరుతో 'సాక్షి'లో వార్త ప్రచురితమైంది. దానికి నగరపాలకసంస్థ అధికారులు స్పందించారు. వెంటనే మ్యాన్‌హోల్‌పై మూత వేయించారు.

– ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం సిటీ)



నగరాన్ని కాలుష్య రహితం చేద్దాం


వినాయక మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న కమిషనర్ విజయరామరాజు

కోటగుమ్మం : నగరాన్ని కాలుష్య రహితం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ వి.విజయరామరాజు పిలుపునిచ్చారు. స్వాతి ప్రమోటర్స్ చైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పుష్కరాల రేవులో ఆదివారం నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు స్వాతి ప్రమోటర్స్ చేపట్టిన కార్యక్రమం అందరికీ మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మల స్థానంలో మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని కోరారు. ట్రైనీ కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్పొరేటర్ ఇన్నమూరి రాంబాబు, స్వాతి ప్రమోటర్స్ సంస్థ ప్రతినిధులు టి.ఆనందరెడ్డి, పి శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా అన్నసమారాధన


రౌతు సూర్యప్రకాశరావును సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

రాజమహేంద్రవరం కల్చరల్ : స్థానిక 5వ డివిజన్‌లోని శ్యామలాంబ అమ్మవారి 66వ జాతర మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం ఆలయం వద్ద భారీ అన్నసమారాధన జరిగింది. మాజీ శాసన సభ్యుడు, వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆహ్వాన కమిటీ సభ్యులు బోను సాయిబాబా, కె.తాతబ్బాయి, కనికినీడి వెంకటేశ్వరరావు, పిల్లా వెంకటేశ్వరరావు, ముక్కా బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి


ఫొటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న అసోసియేషన్ నాయకులు

కంబాలచెరువు : ఫొటోగ్రాఫర్ల జీవితాలు దుర్భరంగా ఉంటున్నాయని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాజమహేంద్రవరం జోన్ కార్యదర్శి రాజశేఖర్ (యాపిల్) అన్నారు. ఇటీవల చనిపోయిన ఫొటోగ్రాఫర్ మంచాల ప్రసాద్ కుటుంబానికి, అతడి కుమారుడి చదువు నిమిత్తం రూ.50 వేలు అందజేశామన్నారు. బొమ్మన రామచంద్రరావు చాంబర్ ఆఫ్ కామర్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.గిరి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో...

మన చదువులు ఎలా ఉన్నాయి?

- విద్యార్థి లక్ష్యాలను చేరుకుంటున్నాడా..!
- నవంబర్‌లో నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే
- నేటి నుంచి అభ్యసన ఫలితాల అంచనాపై టెలీ కాన్ఫరెన్స్



పాఠశాల విద్యార్థులు

రాయవరం(మండపేట):

ప్రతి విద్యార్థి తరగతి పూర్తి చేసే సమయానికి అనుకున్న లక్ష్యాలను సాధించాల్సి ఉంటుంది. వారు తరగతికి అనుగుణంగా లక్ష్యాలను చేరుకుంటున్నారా..లేదా? అనే విషయాన్ని తెలుసుకునేందుకు దేశ వ్యాప్తంగా ఈ ఏడాది నవంబర్‌లో సర్వే నిర్వహించనున్నారు. నేషనల్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ (ఎన్‌హెచ్‌ఆర్‌డీ) ఆధ్వర్యంలో ఈ సర్వే జరగనుంది. ఈ సర్వేకు అనుగుణంగా జిల్లాలోని ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు ఇచ్చేందుకు సర్వశిక్ష అభియాన్, ఎస్‌సీఈఆర్‌టీలు సంయుక్తంగా మూడు రోజుల పాటు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

విద్యార్థుల్లో అవసరమైన లెర్నింగ్ అవుట్ కమ్స్ (విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన) తెలుసుకునేందుకు నవంబర్‌లో శాంపిల్ సర్వే నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రాథమిక స్థాయిలో తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానంపై పరీక్ష నిర్వహిస్తారు. ఒక్కో సబ్జెక్టుకు 15 మార్కుల వంతున పరీక్ష ఉంటుంది. ప్రాథమికోన్నత స్థాయిలో తెలుగు, గణితం, సైన్స్, సోషల్‌కు సంబంధించి ఒక్కో సబ్జెక్టుకు 15 మార్కుల వంతున 60 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. మండలానికి మూడు పాఠశాలలను సర్వే నిర్వహించే రోజు ఎంపిక చేస్తారు. ఈ పాఠశాలల్లో ఎంపిక చేసిన తరగతుల్లోని.. ఎంపిక చేసిన విద్యార్థులకు మాత్రమే పరీక్ష నిర్వహిస్తారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన సిబ్బంది ఈ సర్వేను పర్యవేక్షిస్తారు. దీని ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలు ఏ విధంగా ఉన్నాయి? అనే విషయాన్ని అంచనా వేసి రాష్ట్రానికి, జిల్లాకు, మండలానికి గ్రేడింగ్ ఇస్తారు. ఈ గ్రేడింగ్ ఆధారంగా రాష్ట్రానికి నిధులు మంజూరయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.

నేటి నుంచి టెలీకాన్ఫరెన్స్

ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు బోధన చేసే ఉపాధ్యాయులకు సోమ, మంగళ, బుధవారాల్లో టెలీ కాన్ఫరెన్స్ ఉంటుంది. అందుకు అవసరమైన ఏర్పాట్లను సర్వశిక్ష అభియాన్ పూర్తి చేసింది. సోమ, మంగళ వారాల్లో ప్రాథమిక స్థాయి, బుధవారం ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఎనిమిదో తరగతి వరకు బోధన చేసే ఉపాధ్యాయులకు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. జిల్లాలోని 3,453 పాఠశాలల్లోని ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు 12,600 మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సి ఉంటుంది. పాఠశాలలు మూత పడకుండా ప్రాథమిక స్థాయిలో సగం మంది మొదటి రోజు, మిగిలిన సగం మంది రెండో రోజు హాజరు కావాలని అధికారులు సూచించారు. అందుకు అవసరమైన ఆదేశాలను సర్వశిక్ష అభియాన్ అధికారులు ఎంఈవోలకు జారీ చేశారు.



మినహాయింపు లేదు

టెలీ కాన్ఫరెన్స్‌కు ఉపాధ్యాయులంతా హాజరు కావాల్సిందే. ఇందులో ఏ ఒక్కరికి మినహాయింపు లేదు. నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే జరిగే విధానంపై అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం. ప్రతి ఉపాధ్యాయుడు విధిగా హాజరై ఉన్నతాధికారుల సూచనలకు అనుగుణంగా బోధన చేయాల్సి ఉంది. –చామంతి నాగేశ్వరరావు, అకడమిక్ మానిటరింగ్ అధికారి, ఎస్ఎస్ఏ, కాకినాడ.



ఏర్పాట్లు పూర్తి చేశాం

సర్వశిక్ష అభియాన్ ద్వారా ఉపాధ్యాయులకు నిర్వహించే సర్వేకు జిల్లా వ్యాప్తంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశాం. శనివారం ఎంఈవోలకు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చాం. సర్వే జరిగే వరకు ఉపాధ్యాయులను పర్యవేక్షించాల్సిందిగా ఎంఈవోలకు ఆదేశాలు జారీ చేశాం. –మేకా శేషగిరి, పీవో, ఎస్ఎస్ఏ, కాకినాడ.

ఎన్నికల్లోనే ముస్లింలు గుర్తొస్తారా?

టీడీపీ తీరుపై వైఎస్సార్‌సీపీ మండిపాటు

కాకినాడ : మైనార్టీల సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోని టీడీపీ.. నంద్యాల, కాకినాడ ఎన్నికల నేపథ్యంలో గొప్పలు చెప్పుకుంటోందని వైఎస్సార్ కాంగ్రెస్ జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షుడు అబ్దుల్ బషీరుద్దీన్, నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు అక్బర్ అజామ్ విమర్శించారు. ఆదివారం రాత్రి వారు విలేకర్లతో మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో ఇద్దరు మైనార్టీలకు టికెట్లిచ్చామని చెప్పుకుంటున్న టీడీపీ నాయకులు.. మైనార్టీలకు ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదో చెప్పాలన్నారు. ఓట్ల కోసం ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో రెండుస్థానాలు కేటాయించిన మాత్రాన.. ముస్లింల సంక్షేమానికి కృషి చేసినట్టు కాదన్నారు. ముస్లింల కోసం మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి నాలుగు శాతం రిజర్వేషన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో పథకాలను అమలు చేసి, మైనార్టీ గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ముస్లింలను మభ్యపెట్టేందుకు టీడీపీ యత్నిస్తోందని మండిపడ్డారు.

కాపులను బీసీల్లో కలపొద్దు

బీసీ సంఘాల ఆందోళన



బిందెలు, చెంబులతో నిరసన తెలుపుతున్న బీసీ సంఘాల నాయకులు

కాకినాడ రూరల్ :

కాపులను బీసీల్లో కలపడానికి వీల్లేదంటూ ఆదివారం నగర పాలక సంస్థ ఒకటో డివిజన్‌లో గింజాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో యాదవులు, వివిధ బీసీ వర్గాలకు చెందిన ప్రజలు బిందెలు, చెంబులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ ఉద్యమ నాయకుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో అధిక సంఖ్యలో ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్మన్లు, జెడ్పీ చైర్మన్ వంటి ఉన్నత పదవులు అన్నీ కాపు సామాజిక వర్గం వారే చేపట్టారని, అటువంటప్పుడు వారికి రిజర్వేషన్లు ఎందుకని ప్రశ్నించారు. జిల్లాలో 56 లక్షల జనాభా ఉంటే వారిలో 55 శాతం బీసీలే ఉన్నారని, ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల ప్రకారం బీసీలు చాలా వెనుకబడి ఉన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించడంలేదన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప కాపు మహిళలకే మేయర్ పీఠం ఇస్తామని ప్రకటించి బీసీ వర్గాల ప్రజలను కించపరిచారన్నారు. మంత్రి చినరాజప్ప రాష్ట్రంలో రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా మాట్లాడుతున్నారని, కేవలం కాపులకు మంత్రిగా మాత్రమే వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ నాయకులు పప్పు దుర్గారమేష్, కుడుపూడి మహరాజు, కాకరపల్లి రవికాంత్, కలిదిండి చందు, పి గోపాలకృష్ణ, కడలి వెంకటేశ్వరరావు, బుల్లెట్ రాము పాల్గొన్నారు.

నేడు ప్రైవేట్ పాఠశాలలు బంద్

జిల్లా అసోసియేషన్ నిర్ణయం



అమలాపురంలో నిరసన తెలుపుతున్న జిల్లా అపుస్మా అధ్యక్ష, కార్యదర్శులు అంజిబాబు, తిక్కన తదితరులు

అమలాపురం టౌన్: స్టేట్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) రాష్ట్ర నాయకులపై దాడికి నిరసనగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు బంద్ చేపట్టాలని ఆ అసోసియేషన్ నాయకులు పిలుపునిచ్చారు. అమలాపురంలోని ఓ రెసిడెన్సీలో ఆదివారం జరిగిన కార్యవర్గ అత్యవసర సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మంగళపల్లి అంజిబాబు మాట్లాడారు. కర్నూలులో ఓ ప్రైవేటు పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న బాలిక కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన ఆ పాఠశాల కరస్పాండెంట్, రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం అధ్యక్షుడు జనార్ధనరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య, కర్నూలు అధ్యక్షుడు శ్రీనివాస్‌లపై విద్యార్థి సంఘాల నాయకులు దాడి చేయడం సరికాదన్నారు. జిల్లా అసోసియేషన్ వారికి అండగా నిలుస్తుందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలను మూసివేసి బంద్‌కు సహకరించాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి టి.తిక్కన, కోశాధికారి శేషగిరి పాల్గొన్నారు. అంతకుముందు వీరంతా దాడికి నిరసన తెలిపారు.

సెప్టెంబర్ 3 నుంచి గణిత పోటీలు



పోటీల కరపత్రాన్ని విడుదల చేస్తున్న అకాడమీ అధ్యక్షుడు సత్యనారాయణ

రామచంద్రపురం : స్థానిక గణిత సేవా సంస్థ రామానుజన్ గణిత అకాడమీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3 నుంచి 28వ గణిత పోటీలు నిర్వహిస్తున్నారు. అకాడమీలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కె.వి.వి సత్యనారాయణ, కార్యదర్శి ఎం.నాగార్జున పోటీల కరపత్రాన్ని విడుదల చేశారు. సెప్టెంబర్ 3న ప్రిలిమినరీ, నవంబర్ 5న తుది పోటీలు నిర్వహిస్తామన్నారు. 4వ తరగతి నుంచి ఎంఎస్సీ వరకు చదువుకున్న విద్యార్థులు పోటీలకు అర్హులన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు బ్రోచర్స్ పంపించినట్టు వారు తెలిపారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి డిసెంబర్ 22న గణిత దినోత్సవం సందర్భంగా బహుమతులు అందిస్తామన్నారు. కార్యవర్గ సభ్యులు ముమ్మిడి సత్యనారాయణ, ఉప్పలపాటి మాచిరాజు, అడపా సత్తిరాజు పాల్గొన్నారు.

ఎస్సీలంటే ఎందుకంత చులకనా?

- మంత్రిని బర్తరఫ్ చేయాలి
- దళిత నేతల డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న దళిత చైతన్య ఐక్యవేదిక ప్రతినిధులు

కాకినాడ: షెడ్యూల్ కులాల ఓట్లతో అధికారాన్ని అనుభవిస్తూ ఎస్సీలపై చులకనగా మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి ఆదినారాయణరెడ్డి తీరు గర్హనీయమని దళిత చైతన్య ఐక్య వేదిక మండిపడింది. దళితుల మనోభావాలు దెబ్బతినేలా తెలుగుదేశం పార్టీ నేతలు మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘ ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ రాజోలు, పి.గన్నవరం కో–ఆర్డినేటర్లు బొంతు రాజేశ్వరరావు, కొండేటి చిట్టిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టిబత్తుల రాజబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొల్లి నిర్మలాకుమారి, ముమ్మిడివరం ఫ్లోర్ లీడర్ కాశి మునికుమారి, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి బత్తుల భీమారావులు ఆదివారం కాకినాడలో మాట్లాడారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానంటూ ప్రమాణస్వీకారం చేసిన ఆదినారాయణరెడ్డి ఎస్సీలను కించపరిచేలా మాట్లాడడం ఎంతో బాధకలిగించిందన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఎస్సీల్లో పుట్టాలని ఎవరు కోరుకుంటారంటూ చేసిన వ్యాఖ్యలు మరువకముందే మంత్రి వ్యాఖ్యలు దళితుల్లో తీవ్ర ఆగ్రహం కలిగిస్తున్నాయన్నారు. మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశంలో కొనసాగుతున్న దళితులు, దళిత ప్రజాప్రతినిధులు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్సీ నాయకులు తలపాకుల వెంకట రవితేజ, గుమ్మడి ప్రసాద్, పెట్టా జగన్ పాల్గొన్నారు.


ఆలమూరు మండలం చెముడులంకలో వంటా వార్పూ చేస్తున్న కాపులు



ముద్రగడను కలిసేందుకు వచ్చిన పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం కాపు నాయకులు


అమలాపురంలో దున్నపోతుతో నిరసన వ్యక్తం చేస్తున్న తాతాజీ, కాపు నాయకులు

కిర్లంపూడి జనసంద్రం

- భారీగా తరలివస్తున్న కాపు నేతలు
- మార్మోగుతున్న రిజర్వేషన్ నినాదం

కిర్లంపూడి :

మాజీ ఎంపీ, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం నిర్వహించతలపెట్టిన పాదయాత్రను అడ్డుకుని ఆదివారం నాటికి 26వ రోజుకు చేరుకుంది. దీంతో తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచే కాకుండా పలు జిల్లాల కాపు నాయకులు, అభిమానులు కిర్లంపూడికి భారీగా తరలివస్తున్నారు. దీంతో ముద్రగడ ఉద్యమానికి రోజురోజుకూ మద్దతు పెరగుతోంది. భారీగా మహిళలు, కాపు నాయకులు, అభిమానులు కిర్లంపూడి తరలివస్తున్నారు. నియోజకవర్గంలో పలు గ్రామాల నుంచి జేఏసీ నాయకుడు మలకల చంటిబాబు ఆధ్వర్యంలో మోటారు సైకిళ్లపై భారీ ర్యాలీగా తరలివచ్చి కిర్లంపూడి మండలం రాజుపాలెం సెంటర్‌లో ధర్నా, రాస్తారోకో చేసి ముఖ్యమంత్రి చంద్రబాబకు వ్యతిరేకంగా, ముద్రగడకు మద్దతుగా నినాదాలు చేసి పాదయాత్రకు వెంటనే అనుమతి ఇవ్వాలంటూ నల్లజెండాలతో నిరసన తెలియజేశారు. రాజుపాలెం గ్రామానికి చెందిన కాపు నాయకుడు గణేశుల రాంబాబు, లక్ష్మణరావుల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో కాపులు అధిక సంఖ్యలో మహిళలు రాజుపాలెం నుంచి కిర్లంపూడి ముద్రగడ ఇంటి వరకు పాదయాత్రగా తరలివచ్చారు. అలాగే ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామం నుంచి తానా నూకరాజునాయుడు, జువ్వల చినబాబు, కొల్లి కొండబాబు, చక్కపల్లి సత్తిబాబుల ఆధ్వర్యంలో కిర్లంపూడి వచ్చి స్థానిక ఎస్సీ పేట వద్ద రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తక్షణమే పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం నుంచి 50 కార్లపై కాపు నాయకులు ర్యాలీగా తరలివచ్చి ముద్రగడ పాదయాత్రకు తమ సంఘీభావం తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో పెద్దాపురం నియోజకవర్గం కాపు సంఘం గౌరవాధ్యక్షుడు దవులూరి సుబ్బారావు, సామర్లకోట కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల పెదబాబు, కాపు నాయకులు వ్రరే రవి, సురేష్, పెద్దాపురం టౌన్ జేఏసీ కన్వీనర్ జిగిని రాజబాబు తదితరులతో పాటు, ప్రత్తిపాడు నియోజకవర్గం నాయకులు బొల్లి చిట్టిబాబు, చల్లా సత్తిబాబు, సిద్దా అప్పలరాజు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అలాగే నిడదవోలు, తాడేపల్లిగూడెం, పిఠాపురం, జిల్లాలోని పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో కాపు నాయకులు, మహిళలు తరలివచ్చారు.


ముద్రగడను కలిసేందుకు ఎడ్లబండ్లపై వచ్చిన సింహాద్రిపురం కాపులు

బీసీ రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ కాపులు చేస్తున్న ఆందోళనలు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. అమలాపురం, పి.గన్నవరం, ఆలమూరు తదితర తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా నుంచి కాపులు రావడంతో కిర్లంపూడి జనసంద్రమైంది.

మోటారు సైకిలు ర్యాలీ

- సీఎం వైఖరికి నల్లజెండాలతో నిరసన
- పి.గన్నవరం మూడురోడ్ల సెంటర్‌లో ధర్నా


పి.గన్నవరం మూడు రోడ్ల సెంటర్‌లో ముద్రగడకు మద్దతుగా నల్ల జెండాలతో ధర్నా చేస్తున్న కాపు యువత

పి.గన్నవరం : కాపు ఉద్యమనేత ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని, కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల టీబీకే జేఏసీ పిలుపుమేరకు బోడపాటివారిపాలెం కాపు యువత ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో నల్ల జెండాలతో మోటారు సైకిలు ర్యాలీ నిర్వహించారు. బోడపాటివారిపాలెం నుంచి ప్రారంభమైన మోటారు సైకిలు ర్యాలీ యర్రంశెట్టివారిపాలెం, బెల్లంపూడి, ఆదిమూలంవారిపాలెం, నరేంద్రపురం, రాజులపాలెం, పోతవరం, ముంగండ గ్రామాల మీదుగా పి.గన్నవరం చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక మూడు రోడ్ల సెంటర్లో కాపులు నల్ల జెండాలతో ధర్నా చేశారు. ఎన్నికల హామీని అమలు చేయకుండా మోసగిస్తున్న చంద్రబాబుకు తగినబుద్ధి చెబుతామని హెచ్చరించారు. మండల జేఏసీ కన్వీనర్ కొమ్మూరి మల్లిబాబు, నాయకులు అప్పన సురేష్, ఉలిశెట్టి బాబీ, సాధనాల శ్రీను, యడ్ల ఏసు, బీవీ పాలెంతో పాటు పలు గ్రామాలకు చెందిన కాపు జేఏసీ నాయకులు, యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఉజ్వల భవిత కోసం ఉద్యమిద్దాం

- రిజర్వేషన్ల సాధన కోసం ముద్రగడ పండుగలు, పబ్బాలు మానుకున్నారు
- జేఏసీ నాయకుల పిలుపు

కిర్లంపూడి (జగ్గంపేట) : ఎందరో మహానుభావులు త్యాగాలు చేస్తేనే స్వాతంత్ర్యం వచ్చిందని, రిజర్వేషన్లు సాధించే వరకు మన నాయకుడు ముద్రగడ పద్మనాభం పండుగలు, పబ్బాలు వదులుకున్నారని, ప్రతీ ఒక్కరూ ఉజ్వల భవిత కోసం ముద్రగడ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పలువురు జేఏసీ, కాపు నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం కిర్లంపూడి ముద్రగడ ఇంటి గేటు వద్ద నిర్వహించిన నిరసన దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి పలువురు జేఏసీ, కాపు నాయకులు, మహిళలు మాట్లాడారు. కాపుజాతి రిజర్వేషన్ సాధించే సంగ్రామంలో పాలుపంచుకోవాలన్నారు. గ్రామస్థాయి నుండి మండలస్థాయి, మండలస్థాయి నుండి రెవెన్యూ డివిజన్ స్థాయికి, జిల్లా స్థాయికి అక్కడి నుండి అమరావతికి చేరుకోవాలన్నారు. ఇన్ని లక్షలాది మంది కాపుజాతిని ఆపే శక్తి ఏ ప్రభుత్వానికి, పోలీసులకు లేదన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని పాలన సాగించే ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయన్నారు. జాతి కోసం 1994లో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి జీఓ నంబర్ 30 సాధించన ఘనత ముద్రగడకే దక్కుతుందన్నారు. కాపుజాతి కోసం ఆనాడు, ఈనాడు పోరాడిన ఏకైక వ్యక్తి ముద్రగడ ఒక్కరేనన్నారు. సొంత ప్రయోజనాల కోసం కొంత మంది టీడీపీలోని కాపు మంత్రులు ముద్రగడను విమర్శిస్తున్నారన్నారు. ఏనాడూ జాతి కోసం పోరాడిన దాఖలాలు లేవన్నారు. నేడు కాపులకు రుణాలు ఇచ్చినా, కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినా అది ముద్రగడ ఉద్యమ ఫలితమే తప్ప మరొకటి కాదన్నారు. ఉద్యమం ఆఖరి దశలో ఉన్నందున కాపుల వేడి అనుక్షణం ముఖ్యమంత్రికి తగిలేలా ఉద్యమించాలన్నారు. ఈ ఆఖరి ఆకలి పోరాటంలో యువతతో పాటు మహిళలు భాగస్వాములు కావాలన్నారు. రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదని పలువురు నాయకులు తెలిపారు. జేఏసీ నాయకులు వాసిరెడ్డి యేసుదాసు, ఆకుల రామకృష్ణ, నల్లా విష్ణు, కల్వకొలను తాతాజీ, జీవీ రమణ, తుమ్మలపల్లి రమేష్, గౌతు స్వామి, గోపు అచ్యుత రామయ్య, ఆరేటి ప్రకాష్, ఆరేటి రాణి, డాక్టర్ సునీతి మధులత, పశ్చిమ గోదావరి జిల్లా కాపు నాయకులు కోటిపల్లి సురేష్, దాసరి శ్రీనివాస్, తమ్మిశెట్టి బాబ్జి, గుప్పిలపు మురళీ, అడబాల అయ్యప్పనాయుడు, గిరి, రమేష్, బళ్ల వెంకటేశ్వరరావు, సురేష్, బ్రహ్మానందంతో పాటు గౌతు సుబ్రహ్మణ్యం, నిడదవోలు నాయకులు అచ్యుత రామారావు, పురంశెట్టి సత్యన్నరాయణ, భారీ సంఖ్యలో ఉభయ గోదావరి, విశాఖపట్నం జిల్లాల నాయకులు పాల్గొన్నారు.


శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న మహిళా నాయకురాలు ఆరేటి రాణి

అయినవిల్లి విఘ్నేశ్వరుని సన్నిధిలో ఏలూరు రేంజి డీఐజీ రామకృష్ణ

అయినవిల్లి : అయినవిల్లి విఘ్నేశ్వరస్వామివారిని ఏలూరు రేంజి డీఐజీ పీవీఎస్ రామకృష్ణ ఆదివారం దర్శించుకుని, పూజలు చేశారు. ఆయనకు ఆలయ ప్రధానార్చకులు అయినవిల్లి సూర్యనారాయణమూర్తి, ధర్మకర్తల మండలి సభ్యులు ఘనస్వాగతం పలికారు. పూజల అనంతరం డీఐజీని అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. కాగా డీఐజీ రామకృష్ణ ఆలయంలో ఉప ఆలయాల్లో కొలువుదీరిన అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామివారిని, శ్రీదేవి భూదేవి సమేత కేశవస్వామివారిని, కాలభైరవ స్వామివారిని దర్శించి పూజలు చేశారు.


విఘ్నేశ్వరుని సన్నిధిలో డీఐజీ పీవీఎస్ రామకృష్ణ

పెద్ద బ్రష్‌తో సైజింగ్ చేస్తున్న చేనేత కార్మికులు



- కళతప్పిన చేనేతలు
- వలసపోతున్న నేత కార్మికులు
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో వీధిన పడిన కుటుంబాలు

ఒకప్పుడు చేనేత గ్రామాల్లో సంగీతం లా మగ్గం చప్పుళ్లు వినిపించేవి. ఏ ఇంటి గడపతొక్కినా..రంగురంగుల దారపు కండెలు, రకరకాల చీరలతో వాకిళ్లు కళకళ లాడుతుండేవి. ప్రస్తుతం ఆ మగ్గాలు సడిలేక మూగబోయాయి. నేతన్నలు కూలీలుగా మారిపోతున్నారు. ఆదరించాల్సిన ప్రభుత్వం చేతులెత్తేసింది.బకాయిలు అందక, కుటుంబం పోషణ బరువై నేతన్నలు పొట్ట చేతపట్టుకుని వలసలు వెళ్లిపోతున్నారు.

కష్టాల కలనేత



చక్రం తిప్పుతూ నూలు ఒడుకుతున్న మహిళ



సైజింగ్ చేసిన నూలును మగ్గంపై పాత దారాలకు ముడివేస్తున్న చేనేత కార్మికుడు



తయారైన చీరను అందంగా మడత పెడుతున్న చేనేత కార్మికులు

రామచంద్రపురం :

రెండేళ్ల క్రితం వరకు జిల్లాలో 17 వేల నుంచి 20 వేలకు చేనేత మగ్గాలున్నాయి. ఒక్కో మగ్గంపైనా సుమారుగా నలుగురు ఆధారపడి జీవనాన్ని సాగిస్తుండేవారు. అంటే జిల్లాలో సుమారుగా 80 వేల మంది చేనేత కార్మికులుండేవారు. ఈ చేనేత కార్మికులు 50 చేనేత సహకార సంఘాలుగా ఏర్పడి జిల్లాలో ప్రతియేటా రూ.30 కోట్ల వస్త్రాలను తయారు చేస్తున్నారు. ప్రతి సంఘంలోను 150 నుంచి 1200 మంది సభ్యుల వరకూ ఉన్నారు. 2008లో చేనేత పరిశ్రమను ఆదుకునేందుకు దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి చేనేత సహకార సంఘాలకు పావలా వడ్డీ రాయితీని అమలు చేస్తూ జీఓను జారీ చేశారు. వైఎస్ఆర్ ప్రవేశ పెట్టిన రుణ మాఫీ పథకం ద్వారా జిల్లాలో 50 చేనేత సహకార సంఘాలకు అప్పట్లో రూ.10.80 కోట్లు రుణాలను మాఫీ చేశారు. అనంతరం ప్రభుత్వాలు చేనేతలకు రుణమాఫీ చేస్తామని చెప్పినా అది అమలులో సాధ్యం కాలేదు. కాగా ఈ ఏడాది జనవరి నాటికి జిల్లాలో చేనేతలు ఆప్కోకు అందించిన వస్త్రాలకు తాలూకా బకాయిలు రూ.9 కోట్లు వరకు రావాల్సి ఉంది. సంఘాల వర్కింగ్ కాపిటల్స్ బ్లాక్ అయ్యి మగ్గాలు మూతపడే పరిస్థితి ఏర్పడింది.

నష్టాల ఊబిలో నడవలేక....

నేత నేసిన వస్త్రాలకు సరైన ధరలు లేక పోవడం, ప్రభుత్వం తీసుకున్న వస్త్రాలకు సొమ్ములు రాకపోవడం వెరసి నేతన్న వేరే వృత్తి వ్యాపారాల్లోకి వెళ్లిపోతున్నాడు. ఒకరు తాపీ పనిచేస్తుంటే..మరొకరు బట్టల మూట కట్టుకుని ఊరూరా తిరుగుతున్నారు. ఇంకొకరు హోటల్‌లో పనిచేస్తున్నాడు. రోజంతా నేత నేసినా కనీసం వంద రూపాయలు కూడా గిట్టుబాటు కాకపోవడంతో మహిళలు సైతం వ్యవసాయ కూలి పనులకు వెళ్లిపోతున్నారు. ఇలా జిల్లాలో రెండేళ్ల క్రితం సుమారుగా 80వేల మంది మగ్గాలు నేసే కార్మికులంటే ప్రస్తుతం 40శాతం మంది వరకు అంటే 32 వేల మంది చేనేత కార్మికులు వృత్తిని విడిచిపెట్టారు.

జిల్లాలో చేనేత మగ్గాలు
17,000–20,000

చేనేత సంఘాలు : 50

నేత కార్మికులు : 80,000

వృత్తిని విడిచిపెట్టిన వారు :
40 శాతం

ఏటా వస్త్ర తయారీ విలువ :
రూ.30 కోట్లు

ఆప్కో బకాయిలు :
రూ.9 కోట్లు

కడుపు మాడ్చుకోలేక

చేనేత వృత్తి కడుపు నింపకపోవటంతో ద్రాక్షారామలో ఒక హోటల్‌లో సర్వర్‌గా పనిచేస్తున్నాను. గతంతో కుటుంబమంతా నేత నేసినా పోషణ ఉండేదికాదు. ఇక చేసేది లేక ఇలా వేరే పని చేయాల్సి వస్తుంది.

– సత్తిబాబు, ఆదివారపుపేట



హోటల్‌లో సర్వర్‌గా పనిచేస్తున్న సత్తిబాబు

రెండేళ్లుగా హోటల్‌లో పనిచేస్తున్నా..

కుటుంబం అంతా కష్టపడి నేత పని చేసినా వచ్చేది రోజుకు రూ. 200 మాత్రమే. పెరిగిన ఖర్చులకు ఆదాయం సరిపోక చేనేత వృత్తిని మానేసి రెండేళ్లుగా ద్రాక్షారామ బృందావనం హోటల్‌లో పనిచేస్తున్నాను. అదే హోటల్‌లో గతంలో చేనేత కార్మికులుగా పనిచేసిన వారు మరో నలుగురు కూడా పనిచేస్తున్నారు.

–ఇనుమర్తి భద్రరావు, ఆదివారపుపేట



ద్రాక్షారామలోని ఒక హోటల్‌లో పనిచేస్తున్న చేనేత కార్మికుడు ఇనుమర్తి భద్రరావు



భవన నిర్మాణ కార్మికుడిగా

మగ్గాలపై వస్త్రాలు నేయడమే తప్ప వేరే పనంటూ తెలీదు. భార్యాభర్తలు ఎంత కష్టపడినా నెలకు సంపాదన రూ. 4వేలకు మించడం లేదు. దీంతో వృత్తిని నమ్ముకుని బతకలేక తాపీ మేస్త్రీ వద్ద కూలీ పనికి వెళిపోతున్నాను. రెండేళ్ల క్రితమే మగ్గం నేయడం మానేశాను.

–అల్లక శ్రీను, ఆదివారపు పేట

నేత నుంచి కూలికి..



గత 30 ఏళ్లుగా చేనేత మగ్గం ద్వారా వస్త్రాలు నేస్తూ కుటుంబాన్ని పోషించాను. అయితే మూడేళ్లుగా పరిస్థితి మారిపోయింది. ఆదుకునే వారు లేకుండా పోయారు. దీంతో పొట్ట చేత పట్టుకుని కూలీ చేసుకుని బతుకుతున్నాం.

– ఇనుమర్తి రఘుబాబు, ద్రాక్షారామ

వలస వెళ్లిపోయాం



చేనేత ద్వారానే బతకడం భారం కావడంతో ఏడాది క్రితం హైదారాబాద్‌లో బట్టల షాపులో పనిచేసేందుకు నాతో పాటుగా మరో 20 మంది వరకు వలస వెళ్లిపోయాం ఏడాది పాటు పనిచేశాం. అక్కడ ఇమడ లేక ఖర్చులు అధికంగా ఉండడంతో వెనుకకు వచ్చేశాం. వ్యవసాయ కూలీ పనిచేసుకుంటున్నాం.

–అల్లక బాలయోగి, ద్రాక్షారామ

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే..



ఆప్కో అధికారుల నిర్లక్ష్యం మూలంగా చేనేత రంగం నేడు కుదేలైంది. కేంద్రం ప్రవేశపెట్టిన జీఎస్టీ మూలంగా పూర్తిగా మూత పడే దారుణ స్థితికి చేనేత పరిశ్రమ చేరుకుంటుంది. మూడేళ్లుగా చేనేత సంఘాలకు ఆప్కో ద్వారా చిలపనూళ్లకు 10శాతం సబ్సి... తో అందించాల్సి ఉంది. అయితే ఆర్థిక ఇబ్బందుల నెపం... ఆప్కో పట్టించుకోలేదు. దీంతో ఆప్కో కేవలం 35.21లక్ష... కేజీల నూలు మాత్రమే వినియోగించింది. మిగిలిన 156.... లక్షల కేజీల నూలును వినియోగంచనందున రాష్ట్ర చేనేత పరిశ్రమ రూ.47 కోట్లు కేంద్ర సబ్సిడీని నష్టపోయింది. కే... అమలు చేసే మార్కెటింగ్ కన్సెంటివ్ పథకంలో అధికారు... క్ష్యం మూలంగా అయిదేళ్ల కాలంలో రాష్ట్ర చేనేత సహకార సంఘాలు సుమారుగా రూ.35 కోట్లు పొందలేకపోయాం... ఆరోగ్యబీమా పథకంలో క్లెయింలు పరిష్కారం కాక రూ. ... కోట్లు నష్టపోవాల్సి వచ్చింది. దీంతో నేత కార్మికులు వృత్తిని వదిలి వెళ్లిపోతున్నారు. జిల్లాలో 40వేల మందికి పైగా మగ్గాలు వదిలేశారు. ప్రభుత్వాలు ఆదుకుంటేనే కానీ పూర్వ వైభవం తిరిగిరాదు.

– దొంతంశెట్టి విరూపాక్షం, రాష్ట్ర చేనేత సహకార సంఘాల సమాఖ్య చైర్మన్, హసన్‌బాద, రామచంద్రపురం మండలం

మండపేట :

ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న నగర పాలక సంస్థ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. పోలింగ్‌కు మరో వారం రోజులు మాత్రమే గడువుండటంతో అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసు...

మరి... తేదీన ... ముందే ... 26వ తే... ప్రచారం... ఐదు రో... చూసిన ... శాఖాతం... గత నా... గా కొం... చేస్తుండ...

కా...



సమావేశ...

కాకినాడ :

కా... తీసుకోవా... ర్శి వి.విజ... ఫంక్షన్ హా... పున పోటీ... విశాఖ, వి... సమన్వయ... పార్టీ జిల్లా... వహించార... పాల్గొన్న... యిలో ... ఎ...

ర్పొరేషన్ ఎన్నికలు

వైఎస్సార్‌సీపీ నేత విజయసాయిరెడ్డి

్రతిష్టాత్మకంగా తీసుకోవాలి



...నికి హాజరైన వివిధ నియోజకవర్గాల కో-ఆర్డినేటర్లు, కార్పొరేటర్ అభ్యర్థులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల కోర్‌కమిటీ సభ్యులు, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి. చిత్రంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి, మాజీ మంత్రులు ధర్మాన ప్రసారావు, బొత్స సత్యనారాయణ, మోపిదేవి వెంకటరమణ, పార్థసారథి, ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, పార్లమెంట్ కో-ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, సిటీ కో-ఆర్డినేటర్ ముత్తా శశిధర్ తదితరులు

...ర్పొరేషన్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా ...లని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యద...యసాయిరెడ్డి కోరారు. స్థానిక ఎస్వీఎస్ ...లులో ఆదివారం సాయంత్రం పార్టీ తర... చేస్తున్న అభ్యర్థులు, ఉభయగోదావరి, ...జయనగరం, శ్రీకాకుళం, కృష్ణా జిల్లాల ...కర్తలతో ఏర్పాటు చేసిన సమావేశానికి ... అధ్యక్షుడు కురసాల కన్నబాబు అధ్యక్షత .... సమావేశంలో ముఖ్య అతిథిగా ...విజయసాయిరెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థా... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ...ంతో ఆదరణ కనిపిస్తోందన్నారు. తెలుగుదేశం పాలనపై ప్రజలు విసిగిపోయారని, తిరిగి వైఎస్ హయాంలోని స్వర్ణయుగాన్ని కోరుకుంటున్నారని అన్నారు. అది జగన్‌మోహన్‌రెడ్డి వల్ల మాత్రమే సాధ్యమన్న విశ్వాసం ప్రజల్లో కనిపిస్తోందన్నారు. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికలను ప్రతి అభ్యర్థి ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల్లో సునాయాసంగా విజయం సాధించగలమన్న పరిస్థితి కనిపిస్తోందన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిపై వైఎస్‌ఆర్‌సీపీ జెండా ఎగరవేయాలని, అన్ని డివిజన్లలో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మాట్లాడుతూ అధికార పార్టీ ప్రలోభాలు, దౌర్జన్యాలకు పాల్పడే అవకాశం ఉన్నందున పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ కాకినాడ అభివృద్ధికి స్పష్టమైన అజెండాను తయారు చేసి మ్యానిఫెస్టోతో ప్రజల్లోకి వెళ్ళాలని సూచించారు. కాకినాడ పార్లమెంట్ స్థానం కో–ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్ మాట్లాడుతూ కాకినాడలో డంపింగ్‌యార్డు, డ్రైనేజీ సమస్యలతోపాటు ప్రజల కనీస అవసరాలైన మంచినీటిని కూడా పూర్తిస్థాయిలో అందించలేకపోతున్నారని అధికార పార్టీపై మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ఏ డివిజన్‌లో చూసినా ప్రజల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి మంచి ఆదరణ కనిపిస్తోందన్నారు. మరో కో–ఆర్డినేటర్ ముత్తా శశిధర్ మాట్లాడుతూ జాతీయ ప్లీనరీలో ప్రకటించిన నవరత్న పథకాలు, టీడీపీ వైఫల్యాలు పార్టీని విజయపథం వైపు నడిపించగలవన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు మోపిదేవి వెంకటరమణ, కె.పార్థసారథి, కొప్పన మోహనరావు, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన వేణు, ఎమ్మెల్యేలు చిర్ల జగ్గిరెడ్డి, దాడిశెట్టి రాజా, వంతల రాజేశ్వరి, విశ్వాసరాయి కళావతి, రాజన్న దొర, రక్షణనిధి, ముత్యాల నాయుడు, గిడ్డి ఈశ్వరి, కంబాల జోగులు, కోన రఘుపతి, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, పి.బాలరాజు, పెండెం దొరబాబు, ముదునూరి ప్రసాదరాజు, గొల్ల బాబూరావు, కరణం ధర్మశ్రీ,, మళ్ల విజయప్రసాద్, ధర్మాన కృష్ణదాస్, జిల్లాలోని వివిధ నియోజకవర్గాల కో–ఆర్డినేటర్లు తోట సుబ్బారావునాయుడు, బొంతు రాజేశ్వరరావు, కొండేటి చిట్టిబాబు, పర్వత ప్రసాద్, ముత్యాల శ్రీనివాస్, పితాని బాలకృష్ణ, ఆకుల వీర్రాజు, గిరిజాల బాబు, డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, జడ్పీ ప్రతిపక్ష నేత సాకా ప్రసన్నకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టిబత్తుల రాజబాబు, ముమ్మిడివరం ఫ్లోర్‌లీడర్ కాశి మునికుమారి, విశాఖజిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్, రాష్ట్ర కార్యదర్శులు కర్రి పాపారాయుడు, మిండకుదిటి మోహన్, కర్రి నారాయణరావు, చెల్లుబోయిన శ్రీను, వట్టికూటి రాజశేఖర్, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లి రాజబాబు, రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి ఫరూక్, జిల్లా మహిళా, ప్రచార కమిటీ అధ్యక్షులు కొల్లి నిర్మలాకుమారి, సిరిపురపు శ్రీనివాసరావు, ఉభయగోదావరి, కృష్ణ, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కో–ఆర్డినేటర్లు పాల్గొన్నారు.



...79 ...ంద్రం ...ల నిర్ల... ...ు. ...200

పగలంతా ప్రచారం

రాత్రిళ్లు వ్యూహాలు.. సమాలోచనలు

ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో అభ్యర్థులు

...కునే పనిలో పడ్డారు. పగలంతా ప్రచారాన్ని హోరెత్తిస్తూ, రాత్రి సమయాల్లో తమ అనుచరులతో కలిసి గెలుపుకోసం వ్యూహాలు, సమాలోచనలు చేస్తున్నారు. పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో ఎన్నికల ప్రచారం ...ంత జోరందుకుంటోంది. ఈనెల 29వ... పోలింగ్ జరుగనుండగా 44 గంటల ... ప్రచారాన్ని నిలిపివేయాల్సి ఉండటంతో ...దీ రాత్రి వరకు మాత్రమే అభ్యర్థులకు ... చేసుకునే వీలుంది. ప్రచారానికి మరో ...జులు మాత్రమే గడువుండటంతో ఎక్కడ... ప్రచార కోలాహలం కనిపిస్తోంది. బంగ...ంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ...లుగు రోజులు పాటు వర్షాలు కురుస్తుండ...ందరు గొడుగుల సాయంతో ప్రచారం ...గా, మరికొందరు తెరిపిచ్చాక ప్రరాచం చేస్తున్నారు. వర్షం కారణంగా వెంట వచ్చే మద్దతుదారులు పెద్దగా ఉండక పలు డివిజన్లలో అభ్యర్థులు అవస్థలు పడాల్సి వస్తోంది. 48 డివిజన్ల పరిధిలో ప్రధాన రాజకీయ పక్షాలతో పాటు ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు కలిపి మొత్తం 241 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. ఎవరికి వారు తమతమ గుర్తులను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. డివిజన్ అభివృద్ధి కోసం తమకు పట్టం కట్టాలని ఓటర్లను కోరుతున్నారు. పగలంతా ప్రచారంలో మునిగి తేలుతూనే, గెలుపుకోసం సామాజికవర్గ నేతలు, స్థానిక నేతలతో సమావేశాలు, సమాలోచనలు చేస్తూ బిజీబిజీగా గడుపుతున్నారు. ఓటరు జాబితాలు దగ్గర పెట్టుకుని ఏఏ వీధుల్లో తమకెన్ని ఓట్లు పడతాయి లెక్కలు వేస్తున్నారు. వ్యతిరేకత ఉన్న ప్రాంతాల్లో డబ్బులు ఖర్చు చేసి ఓట్లు పొందేందుకు వ్యూహరచనలు చేస్తున్నారు. తమ సొంత ఓట్లను కాపాడుకోవడంతో పాటు, ప్రత్యర్థి ఓట్లను కొల్లగొట్టడంపైనే ప్రధానంగా దృష్టిసారిస్తున్నారు.

కుశలప్రశ్నలు...

ఆత్మీయ పలకరింపులు



34వ డివిజన్ అభ్యర్థిని పసుపులేటి వెంకటలక్ష్మిని ఓటు వేసి గెలిపించాలని వృద్ధురాలిని కోరుతున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. విజయసాయిరెడ్డి



ఎన్నికల ప్రచారంలో భాగంగా బ్యాంకు పేటలో ఓ చిన్నారిని ముద్దాడుతున్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

- **పింఛన్లు, స్థానిక సమస్యలపై ఆరా**
- **ఎన్నికల ప్రచారంలో ఆకట్టుకున్న విజయసాయిరెడ్డి**

కాకినాడ :

ఏమ్మా ఎలా ఉన్నారు ? పింఛన్లు సక్రమంగా వస్తున్నాయా? డ్రెయిన్లు, మంచినీటి సమస్యలు పరిష్కరిస్తున్నారా? అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి కాకినాడ 34వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ప్రజలతో మమేకమయ్యారు. కుశల ప్రశ్నలు వేస్తూ ఆత్మీయ పలకరింపులతో ఆదివారం సాయంత్రం మూడున్నరగంటల పాటు 34వ డివిజన్ అభ్యర్థి పసుపులేటి వెంకటలక్ష్మికి మద్దతుగా ఆయన చిన్న చిన్న సందుల్లో కూడా ప్రచారం సాగించారు. ప్రతి ఇంటి వద్ద ఆగి చిరునవ్వుతో పలుకరిస్తూ తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలంటూ విజ్ఞప్తి చేశారు. వృద్ధులు, మహిళలను ఆత్మీయ పలుకరింపులతో స్థానిక సమస్యలపై ఆరా తీస్తూ ప్రచారం సాగించారు. దారిలో తారసపడిన చిన్నారులను ఎత్తుకుని ముద్దాడారు. పేద వర్గాల పూరిళ్ళల్లోకి కూడా వెళ్ళి యోగక్షేమాలను తెలుసుకున్నారు. డివిజన్‌లోని బ్యాంక్‌పేట, శేషబ్‌గల్లీ, రెడ్డిగారికాలనీ, చిన్నవీధి, హబద్‌నగర్ ప్రాంతాల్లోని గడపగడపకు ఆయన వెళ్ళారు. పలు చోట్ల విజయసాయిరెడ్డికి మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. ప్రధానంగా వృద్ధులు, పేదవర్గాలతో ఆయన ఆత్మీయ పలుకరింపులతో ఆకట్టుకున్నారు. త్వరలోనే వైఎస్ స్వర్ణయుగం మళ్ళీ వస్తుందని, అధైర్యపడవద్దంటూ అందరికీ భరోసానిచ్చారు. పేద వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ధైర్యం చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపర్చి కార్పొరేషన్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజయసాయిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ధర్మాన కృష్ణదాస్, పార్టీ నాయకులు పసుపులేటి చంద్రశేఖర్ తదితరులున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

స్థలం అమ్మకం
రాజమండ్రి మోరంపూడి సెంటర్ నుండి 6 కి.మీ దూరంలో ఉన్న పుణ్యక్షేత్రం గ్రామంలో 800 చ॥గ॥లలో షెడ్ మరియు 900 చ॥గ॥లు ఖాళీ స్థలంతో మొత్తం 1700 చ॥గ॥లు 75 HP కరెంట్‌తో గొడాన్/ఫ్యాక్టరీకి పనికి వచ్చే స్థలం అమ్మకంనకు కలదు.
సెల్ : 9963337777



PLOT FOR SALE
■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 95057 22843 [B-367]

■ రామేశ్వరం నుండి మాధవపట్నం మీదుగా కాకినాడకు వెళ్లదారి రమేశ్వరంలో మెయిన్ రోడ్డును అనుకొని 3 బిట్లు P.NO:4,5 మొత్తం 471 చ॥గ॥ స్థలం అమ్మకం. నో బ్రోకర్స్ డై॥ సంప్ర: 8247063661 [C-617249]

FLAT FOR SALE
26లక్షలకే ఫ్లాట్. మోరంపూడి సెంటర్‌లో 2BHK, 1050 SFT లిఫ్ట్, కార్ పార్కింగ్ అన్ని సదుపాయాలతో W/F ఫ్లాట్ బ్యాంక్ లోన్ సదుపాయంతో అమ్మకం. సం॥ప్ర. 93941 23694. [R-10419]

■ Gannavaram, Vijayawada, Sai Constructions, 2 BHK DLX Flats, Ready to Occupy, CRDA Approval 100% Vaastu, Gated Comm. Cly. Ph: 9866721519, 8341975487. [HA-9432]



BUSINESS OFFER


■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

GOLD FINANCE


■ బ్యాంకులు, ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టు పెట్టిన బంగారాన్ని మా డబ్బులతో విడిపించి ఈ రోజు మార్కెట్ రేటును బట్టి కొనబడును. క్యారెట్‌నుబట్టి రేటు. Cont: 87121 66616 [R-840348]

■ బ్యాంకులు/ప్రైవేటు సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి, మార్కెట్టు ధరకు కొనబడును. Cont: 96039 41444. [R-840344]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0043]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 99088 18688 [B-513]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609466]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

HEALTH CARE


WEIGHT LOSS
■ 5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-14246]





■ ONE SITTING/YEAR WISE 10th, Inter, డిగ్రీ/PG, BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc., MBA, Diploma, B.Tech SV. Rjy. 78424 24824, Kkd 96662 42513. [R-24]

HOTEL MANAGEMENT COURSE
■ మీరు 10th/ఇంటర్ పాస్/ఫెయిల్! 100% జాబ్ గ్యారంటీ Diploma 6 Month's, PG Diploma 1 Year, BHM 3 Year's Batch ప్రారంభం. అతి తక్కువ ఫీజుతో MJS, NAD, Vizag. Ph : 96761 00089, 96762 00089 [V- 596961]



■ ప్రయివేటు బ్యాంకులలో మరియు ప్రముఖ ఆర్థిక సంస్థలో, ఫైనాన్స్ సెక్టార్‌లో ఉద్యోగ అవకాశములు కలవు. వయస్సు : 18-35 సం॥లు. అర్హత : ఇంటర్ to పి.జి. సెల్ : 76599 26030 [R-40]

■ HYD లోని ప్రముఖ లి॥కం॥కై హెల్పర్స్, ప్యాకర్స్ ఆపరేటర్స్ అర్జంటుగా కా॥ జీ: 13-18 వేలు రూం+మీల్స్ ఫ్రీ సంయుక్త ఎంటర్‌ప్రైజెస్. 42-190/1 జగద్గిరిగుట్ట HYD. Ph: 8464060664 [HA-9238]

■ Wated teachers to teach VIII to X Class Physical Science, Biology, Maths, Physical Education REGENCY Public School, Yanam. Ph: 98661 97903. [R-840471]

■ హాస్పటల్ నందు పనిచేయుటకు నర్సులు (ANM, GNM, B.Sc.,నర్సింగ్), కాంపౌండర్స్, ఆయాలు, సెక్యూరిటీగార్డ్స్, డ్రైవర్స్ వెంటనే కావలెను. అనుభవం గలవార్కి ప్రాధాన్యత. Cont : నవీన్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్, AVA రోడ్, రాజమండ్రి. [R-840345]

■ రాజమండ్రిలో ప్రముఖ ఆఫీసునందు ఉద్యోగం చేయుటకు యువతులు (F) కావలెను. ఆకర్షణీయమైన జీతం. (10 A.M. to 6.00 P.M) సంప్ర॥ 94408 51377 & 81436 24444 [R-228]

■ Deccan School required teachers for LKG, UKG, and Upper Primary Classes Opp. GPT Mehar Nagar, Kakinada. Ph : 93968 99497 [R-840464]

■ రైల్వే, ఆర్మీ, నేవీ, ఏర్‌ఫోర్స్, CRPF, BSF, సివిల్, APSP, ITBP కై స్త్రీ/పు, శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ, ఫ్రీరూం, బో॥, జిమ్, వెంటనే ఫోన్ చే॥ తేజ అకాడమి. 9704544197 [W-596567]

■ ప్రముఖ DS-Max కం॥లో (15,000 - 20,000) 180 మంది యువకులు వెంటనే నియామకం. అ: MBA, MCA, P.G, డిగ్రీ, Dip, ITI, ఇంటర్, 10th. వ: 26 సం॥లోపు. ✆ 73962 84477, 0891- 6569111 [V- 354]

■ A.Pలో ప్రముఖ Sharaగ్రూప్ ఆఫ్ కంపెనీలో పర్మినెంట్‌గా పనిచేయుటకు 26సం.లోపు అ:10-డిగ్రీ P/F యువకులు కావలెను. స్టైఫండ్ 8500+ఫ్రీ రూం, శిక్షణ తర్వాత 16,000.✆ 7036455939. [T-863182]

■ ప్రముఖ YMC సంస్థలో పర్మినెంటుగా పని చేయుటకు 18 సం॥నిండిన యువకులకు ఉచిత శిక్షణ. అ॥ 10-డిగ్రీ P/F, జీ: శిక్షణలో 6000-8000 ఫ్రీరూం, తర్వాత 16000/- నోఫీజు ✆ 9912380698. [T-863179]

■ ఉద్యోగాలు: మీ సొంత జిల్లా మండలాల్లో D.O ఉద్యోగాలకై 10th to డిగ్రీ గల స్త్రీ/పు॥ కావలెను. జీతం 8500వేలు వెంటనే ఫోన్/ మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. శ్రీనివాస గ్రూప్స్ వరంగల్ సెల్: 7893866238 [WA-545]

■ Service Girls & Front Office Executive in our chinese restaurent, Good looking and best performance opp Karur Vysya Bank, Tilak Road, RJY. Interview : 12pm to 3pm. cell : 77801 11594. [R-10407]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వినియోగదారులకు నాణ్యమైన సరకులు

- రేషన్ పక్కదారి పట్టకుండా జీపీఎస్ అమలు
- పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి


వేళంగి గోదాంలో రేషన్ బియ్యం నాణ్యతను పరిశీలిస్తున్న మంత్రి ప్రత్తిపాటి

కరప(కాకినాడ రూరల్):

రేషన్ డిపోల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన సరకులను నిర్దిష్ట పరిమాణంలో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కాకినాడ నుంచి అమరావతి వెళుతూ ఆదివారం కరప మండలం వేళంగిలోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆయన తనిఖీ చేశారు. గోదాంలో ఉన్న బియ్యం, కందిపప్పు, పంచదార నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గుంటూరులో నాణ్యత లేని సరకులు అందజేస్తున్నట్టు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో.. రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎంఎల్ఎస్ గోదాం నుంచి వచ్చే సరకుల తూకం సరిపోతుందా లేదా అని అక్కడే ఉన్న రేషన్ డీలర్లను అడిగి తెలుసుకున్నారు. తూకం తక్కువగా ఉన్న సరకులను తీసుకోవద్దని వారికి సూచించారు.

రేషన్ పక్కదారి పక్కకుండా జీపీఎస్ విధానం అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఈ విధానం వల్ల స్టాక్ పాయింట్ నుంచి రేషన్ బియ్యం ఎక్కడకెళ్లినా వెంటనే తెలుస్తుందన్నారు. ఇప్పటికే ఈ విధానం కొన్ని జిల్లాల్లో అమలవుతోందని, రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు. డిపోల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజన పథకానికి, అన్న అమృతహస్తానికి సోనామసూరి బియ్యం సరఫరా చేయాలని సీఎం నిర్ణయం తీసుకున్నారని, త్వరలోనే అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలోని 29 వేల మంది డీలర్లకు ఆదాయం సమకూర్చేందుకు రేషన్ డిపోలను విలేజ్ మాల్స్‌గా రూపొందిస్తామన్నారు. డిపోల వద్ద నగదు రహిత లావాదేవీలు తప్పనిసరి కాదన్నారు. వినియోగదారుడి అభీష్టం మేరకు ఎలాగైనా కొనుగోలు చేసుకోవచ్చని మంత్రి ప్రత్తిపాటి తెలిపారు. ఆయన వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి వి.రవికిరణ్, డివిజనల్ అధికారి ఎ.కృష్ణారావు, ఎంఎస్‌వో వైహెచ్ఎస్ సతీష్, ఏఎస్‌వో పీతల సురేష్, తూనికలు, కొలతలు శాఖాధికారి మాధురి, వేళంగి గోదాం టీపీ ఖాదర్‌వల్లీ ఉన్నారు.

స్వల్పంగా పెరిగిన గోదావరి ఉధృతి

ధవళేశ్వరం: గోదావరి పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద నీటి ఉధృతి స్వల్పంగా పెరిగింది. ఆదివారం రాత్రి కాటన్ బ్యారేజ్ నుంచి 1,82,034 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడుదల చేశారు. గోదావరి ఉపనది శబరి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పాటు తాలిపేరు ప్రాజెక్ట్ నుంచి వరద నీరు విడుదల చేయడంతో ధవళేశ్వరం వద్ద స్వల్పంగా నీటి మట్టం పెరిగింది. ఆదివారం రాత్రి ధవళేశ్వరం వద్ద 9.50 అడుగుల నీటి మట్టం కొనసాగుతోంది. భద్రాచలంలో 23.10 అడుగుల వద్ద నీటి మట్టం నిలకడగా ఉంది. తూర్పు డెల్టా 4,500, మధ్య డెల్టాకు 1,900, పశ్చిమ డెల్టాకు 2,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

'కాశీయాత్ర విజయవంతం'


ఆకొండి పవన్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఆలయ చైర్మన్ జంపన భీమరాజు

ఐ.పోలవరం(ముమ్మిడివరం): కాశీ విశ్వేశ్వరుడి అనుగ్రహంతోనే సంపూర్ణ వారణాసి యాత్ర దిగ్విజయంగా సాగిందని ప్రముఖ పురోహితులు ఆకొండి పవన్‌కుమార్ అన్నారు. ద్విచక్ర వాహనంపై దిగ్విజయంగా యాత్ర ముగించుకుని వచ్చిన సందర్భంగా ఆదివారం మురమళ్లలో వీరేశ్వరుడిని దర్శించుకున్నారు. యాత్ర వివరాలను వెల్లడించారు. సుమారు 3,400 కిలోమీటర్ల మేర ప్రయాణం సాగిందని, పలు పుణ్యక్షేత్రాలు దర్శించుకున్నట్టు చెప్పారు. తన వెంట గోపాలకృష్ణ వచ్చారన్నారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్‌ను ఆలయ చైర్మన్ జంపన భీమరాజు సత్కరించి, ప్రసాదం అందజేశారు. అర్చకులు యనమండ్ర సత్యసీతారామ శర్మ, నాగాభట్ల రవి ప్రసాద్, ఆకొండి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కిక్కిరిసిన సత్యదేవుని ఆలయం

31న స్వామివారి హుండీల లెక్కింపు


సత్యదేవుని దర్శనానికి క్యూలో నిల్చున్న భక్తులు

అన్నవరం(ప్రత్తిపాడు): సత్యదేవుని ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాసం సోమవారంతో ముగుస్తుండడం, ఆదివారం శ్రావణ చతుర్దశి పర్వదినం కావడంతో భక్తులు స్వామి దర్శనానికి తరలివచ్చారు. ప్రధానాలయంలో సత్యదేవుని దర్శించిన భక్తులు శ్రీ గోకులంలో సప్త గోప్రదక్షణం చేశారు. అనంతరం రావిచెట్టు వద్ద జ్యోతులు వెలిగించి పూజలు చేశారు. స్వామికి 1,771 మంది వ్రతాలు చేశారు. సుమారు 20 వేల మంది దర్శించుకుని ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.20 లక్షల ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు. నిత్యాన్నదాన పథకానికి రూ.87,000 విరాళాలు వచ్చాయి.

శాస్త్రోక్తంగా సూర్యనమస్కారాలు

రత్నగిరిపై సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సుమారు గంటసేపు ఈ కార్యక్రమం కొనసాగింది. ఆకొండి కృష్ణశర్మ, రాపాక రాందాసు, నాగాభట్ల కృష్ణశర్మ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆగస్టుకు సంబంధించి ఈ నెల 31న హుండీలను లెక్కించనున్నారు.

జాతీయ బాస్కెట్‌బాల్ జట్టుకు ఇద్దరి ఎంపిక


జాతీయజట్టుకు ఎంపికైన సాయిపవన్‌కుమార్‌తో పట్టణ వాసులు

రామచంద్రపురం: పట్టణానికి చెందిన బాస్కెట్ బాల్ క్రీడాకారుడు ఎ.సాయిపవన్‌కుమార్, అనపర్తికి చెందిన మణికంఠ అండర్-17 జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో బాస్కెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి ఈ విషయాన్ని వెల్లడించారు. త్వరలో ఇండోనేషియాలో జరిగే అంతర్జాతీయ బాస్కెట్‌బాల్ పోటీల్లో వీరు జాతీయ జట్టు తరపున ఆడనున్నారు. పట్టణ ప్రముఖులు గరికిపాటి జానకిరామ చౌదరి, చెలంకూరి నాగేశ్వరరావు, పిల్లా వీరవెంకటసత్యనారాయణమూర్తి, జాస్తి దుర్గాప్రసాద్‌లు సాయిపవన్‌ను అభినందించారు.

బెండతో లాభాలు మెండు

బెండసాగుకు మన జిల్లా నేలలు అనుకూలం అని, ఖరీఫ్‌లో వర్షాకాలంలో ఈ పంటను విత్తుకోవచ్చని ఉద్యానశాఖ అధికారిణి వెన్నెల తెలిపారు. బెండ సాగుతో మంచి లాభాలు పొందవచ్చన్నారు. నాణ్యమైన హైబ్రిడ్ విత్తన రకాలను ఎంచుకుంటే అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. బెండసాగులో యాజమాన్య పద్ధతులపై ఆమె పలు సూచనలు చేశారు. ఆమె మాటల్లోనే..

- రాయవరం (మండపేట)



చెల్లూరులో బెండ సాగు

వెన్నెల

- సాగుకు ఇదే సరైన సమయం
- విత్తన ఎంపికే కీలకం

జిల్లాలోని దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ బెండ సాగు చేస్తున్నారు. నీటి సౌకర్యం ఉంటే అన్ని కాలాల్లోనూ దీన్ని పండించవచ్చు. అయితే రైతులు ఆ కాలానికి తగిన విత్తనాలను ఎంచుకోవాలి. వర్షాధార భూముల్లో 800 ఎకరాలు, బోరు కింద 1,670 ఎకరాల్లో జిల్లాలో ప్రస్తుతం బెండ సాగు చేస్తున్నారు. జిల్లాలో రాయవరం, కె.గంగవరం, అయినవిల్లి, పిఠాపురం, గొల్లప్రోలు, రావులపాలెం, కాకినాడ, రాజమండ్రి తదితర ప్రాంతాల్లో రైతులు అధికంగా బెండ సాగు చేస్తున్నారు. పలువురు రైతులు దీన్ని అంతర పంటగా కూడా సాగు చేస్తున్నారు.

వాతావరణం..

వేడి వాతావరణానికి అనుకూలమైన పంట ఇది. అతి చల్లని వాతావరణం పంట పెరుగుదలకు ప్రతికూలం. సాధారణంగా వర్షాకాలం, వేసవికాలంలో దీన్ని పండిస్తారు. ఒకసారి బెండ వేసిన తర్వాత వెంటనే తిరిగి ఇదే పంట వేయరాదు. ప్రతీ సీజన్‌లోను పంటమార్పిడి అత్యవసరం. హైబ్రిడ్ వంగడాలు సాగు చేసే టప్పుడు దేశవాళి రకాలను దూరంగా విత్తుకోవాలి. హైబ్రిడ్ విత్తనాలు విత్తనశుద్ధి చేసి వస్తాయి. అయినామరోసా రి విత్తనశుద్ధి చేస్తే చాలా వరకు చీడపీడలు తగ్గుతాయి. అధికంగా వర్షాలు పడినప్పుడు పంట ముంపునకు గురైతే కచ్చితంగా యూరి యా ద్రావణం, పొటాషియం నైట్రేట్ మందును ఒకసారి పిచికారీ చేయాలి.

విత్తన మోతాదు

ఎకరాకు వర్షాకాలం పంటకు 4-6కిలోలు, వేసవి పంటకు 7-8 కిలోలు, సంకర జాతి రకాలైతే 2కిలోలు విత్తనంగా ఉపయోగించాలి.

రకాలు

పర్భని క్రాంతి, అనా మిక, ఆర్క, అభయ, సంకర జాతి కోవకు చెందిన వర్ష, విశాల్, విజయ్, రవి హైబ్రీ డ్స్, మహికో హైబ్రిడ్ నెం.10, 64, ప్రియ, అవంతిక, సుప్రి య, ఐశ్వర్య, మిస్టిక్, ఎస్7109, తులసి మేలైన రకాలు.

విత్తే పద్ధతి

నేలను 4-5 సార్లు బాగా దున్నాలి. వర్షాకాలం పంటను 60 సెం.మీ ఎడంతో బోదెల మీద 30 సెం.మీ దూరంలో విత్తుకోవాలి. వేసవికాలపు పంటను నేలను మళ్లుగా చేసి వరుసల మధ్య 45 సెం.మీ, మొక్కల మధ్య 15-20 సెం.మీ. దూరం ఉండేటట్లు విత్తుకోవాలి.

ఎరువులు

చివరి దుక్కిలో ఎకరాకు 6-8 టన్నుల పశువుల ఎరువును వేసి బాగా కలియదున్నాలి. 24 కిలోల భాస్వరం, పొటాష్ నిచ్చే ఎరువులను ఆఖరి దుక్కిలో వేయాలి. 48 కిలోల నత్రజని ఇచ్చే ఎరువులను మూడు సమభాగాలుగా చేసి ఆఖరి దుక్కి, విత్తిన 35 రోజులు, 45 రోజుల్లో వేయాలి. సంకర జాతి రకాలకు ఎరువులను 50 శాతం పెంచి వేయాలి.

కోత కోయడం..

విత్తిన 45-50 రోజులకు పంట మొదటి కోత వస్తుంది. ప్రతి రెండు, మూడు రోజులకు ఒకసారి తప్పనిసరిగా కోత కోయాలి.

దిగుబడి..

ఎకరాకు వర్షాకాలంలో 3-4 టన్నులు, వేసవి కాలంలో 2-3 టన్నుల దిగుబడి వస్తుంది.

కలుపు నివారణ

బెండ సాగులో కలుపు నివారణకు పెండిమిథాలిన్ 30 శాతం ఎకరాకు 1.2లీటర్ల చొప్పున విత్తిన వెంటనే లేదా మరుసటి రోజున పిచికారి చేయాలి. విత్తిన 20-30రోజుల సమయంలో కలుపు తీయాలి. వర్షాకాలంలో మట్టిని ఎగదోసి బోదెలు సరిచేయాలి. పంట పూత దశలో లీటర్ నీటికి 10 గ్రాముల యూరియా కలిపి పిచికారీ చేయాలి. లీటరు నీటికి 5 మి.గ్రా. సూక్ష్మ పోషక పదార్థాల మిశ్రమాన్ని కలిపి పిచికారీ చేయడం వలన కూడా అధిక దిగుబడి పొందవచ్చు. కొన్ని రకాల పురుగులను నివారించడానికి పసుపు రంగు డబ్బాలకు గ్రీజు పూసి తోటలో అక్కడక్కడ ఏర్పాటు చేయడం ద్వారా పురుగులను అరికట్టుకోవచ్చు. లింగాకర్షక బుట్టలు, బంతి, ఆవాలు వంటి ట్రాప్ క్రాప్స్ వేసుకుంటే పురుగులను నివారించవచ్చు.

మలేరియా మరణాలపై విచారణ

- అమీనాబాద్ కాలనీలో వైద్య శిబిరం
- పలువురు రోగులకు వైద్య సేవలు



అమీనాబాద్ కాలనీలో వైద్యశిబిరంలో తనిఖీలు చేస్తున్న వైద్యులు

సాక్షి ఎఫెక్ట్

రాజవొమ్మంగి : గత మూడు రోజుల్లో రాజవొమ్మంగి మండలం అమీనాబాద్‌కాలనీలో చోటు చేసుకున్న మరణాలపై శనివారం వైద్య అధికారుల బృందం పర్యటించి విచారణ జరిపింది. ఈ కాలనీలో మలేరియాతో రావుల రాంబాబు (40), కామెర్లతో నేశం శిరీష (22) ఏలేశ్వరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన సంగతి విదితమే. 'సాక్షి'లో వచ్చిన ఈ వార్తలకు స్పందించిన వైద్య అధికారుల బృందం ఆదివారం గ్రామంలో యాంటీలార్వా ఆపరేషన్, దోమల నివారణా మందు ద్రావణం పిచికారీ పనులు చేపట్టారు. స్థానిక రామాలయం వద్ద వైద్యశిబిరం ఏర్పాటు చేసి 46 మంది రోగులకు చికిత్స అందజేశారు. వీరిలో ముగ్గురు జ్వరపీడితుల నుంచి రక్తపూతలు సేకరించి మలేరియా నిర్ధారణ టెస్ట్‌ల కోసం ల్యాబ్‌కు పంపారు. ఇవి మలేరియా మరణాలు కావని.. మరణాలు ఎందుకు సంభవించాయనే అంశాన్ని పరిగణనలోకి తీసుకొన్నామని.. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని రంపచోడవరం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో పరిస్థితి అదుపులోనే ఉందన్నారు. వైద్య శిబిరంలో జడ్డంగి పీహెచ్‌సీ వైద్యులు దుర్గాప్రసాద్, సందీప్, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ రమణ, రాజవొమ్మంగి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ స్వామిబాబు, ఎంపీహెచ్‌ఓలు, మలేరియా, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన గృహ నిర్మాణాలు

- ఇసుక సమస్య లేకుండా చూడాలి
- అధికారులకు జేసీ ఆదేశం

కాకినాడ సిటీ : ఎన్టీఆర్ గ్రామీణ్ పథకంలో గృహ నిర్మాణాలను త్వరితగతిన ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. జేసీ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం అమలాపురం ఆర్డీఓ, హౌసింగ్ పీడీ, మండల స్పెషల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ గ్రామీణ్ పథకం కింద అమలాపురం డివిజన్‌కు మంజూరైన గృహాల్లో 4200 ఇంకా మొదలు పెట్టాల్సి ఉందన్నారు. నిర్మాణాలు ఈ నెలాఖరులోగా ప్రారంభించేలా ఎంపీడీవోలు, తహసీల్దార్లు, గృహనిర్మాణ శాఖ మండల టీమ్‌లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లబ్ధిదారుల గృహ నిర్మాణాలకు ప్రత్యేక ప్రాధాన్యతతో ఇసుక సరఫరా చేయాలని ఆర్డీవోకి సూచించారు. అలాగే జిల్లా శాండ్ కమిటీ నిర్ణయించిన రేట్లకు మించి రుసుము వసూలు చేయకుండా తహసీల్దార్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభమైన గృహ నిర్మాణాలు ఎటువంటి అవాంతరాలు లేకుండా త్వరితగతిన పూర్తయ్యేటట్టు అధికారులు చూడాలన్నారు. సమావేశంలో అమలాపురం ఆర్డీఓ గణేష్‌కుమార్, హౌసింగ్ పీడీ జి.విశ్వేశ్వరప్రసాద్, స్పెషల్ ఆఫీసర్లు డేవిడ్‌రాజు, సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

రేపు బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రాక

బోట్‌క్లబ్(కాకినాడ): ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్య ఈ నెల 22న జిల్లాకు వస్తున్నట్లు బ్రాహ్మణ సంఘటన జిల్లా అధ్యక్షుడు పి.సోమసుందరం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు జిల్లాకు చేరుకుని జి.మామిడాడలో ఏర్పాటు చేసిన అర్చకుల సమావేశంలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు కాకినాడలో వివిధ బ్రాహ్మణ సంఘాలతో నిర్వహించే సమావేశానికి హాజరవుతారని తెలిపారు. 23న రామారావుపేటలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి, విద్యుత్‌నగర్ చల్లా జగన్నాథశాస్త్రి కల్యాణమండపంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు.

వినాయక ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

జిల్లా ఎస్పీ విశాల్ గున్ని

కాకినాడ క్రైం : వినాయక చవితి ఉత్సవాల సమయంలో ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ విశాల్ గున్ని ఒక ప్రకటనలో తెలిపారు. పందిళ్లు, విగ్రహ ప్రతిష్ఠ చేసే ముందు విధిగా పోలీసులతో పాటు ఎలక్ట్రికల్, మున్సిపల్ అధికారుల నుంచి అనుమతి పొందాలన్నారు. ఉత్సవాలు జరిగే రోజుల్లో మండపం వద్ద ఇద్దరు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. చందా లు వసూలు చేసే క్రమంలో ప్రయాణికులకు ఇబ్బందులకు గురి చేయడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం వంటి చర్యలకు పాల్పడరాదని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, మైక్‌ల వినియోగం వంటి వాటిపై డీఎస్పీ అనుమతి తీసుకోవాలని సూచించారు. విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన సమయంలో ఎటువంటి బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్స్ అనుమతింపబడవన్నారు. వేడుకల్లో అసభ్య ప్రదర్శనలు, కార్యక్రమాలునిర్వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

నేడు యథావిధిగా ప్రజావాణి

కాకినాడ సిటీ : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి కలెక్టరేట్ కోర్టు హాల్‌లో వినతుల స్వీకరణ ప్రారంభమవుతుందన్నారు.

ఓటమి భయంతోనే అనుచిత వ్యాఖ్యలు

- సీఎం చంద్రబాబు నైజం బయటపడింది
- వైఎస్సార్ సీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి



సీతానగరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో జక్కంపూడి విజయలక్ష్మి

సీతానగరం : ముఖ్యమంత్రి చంద్రబాబు నైజం బయటపడిందని, నంద్యాల ఎన్నికల ప్ర చారం సభలో అనుచిత వాఖ్యలే దీనికి నిదర్శనమని వైఎస్సార్ సీపీ కేంద్రపాలక మండలి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో ఉంచానని చంద్రబాబు అనడం ఎంత హాస్యాస్పదంగా ఉందో.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేశానని అనడం కూడా అదే విధంగా ఉందన్నారు. నంద్యాల రహదారుల అభివృద్ధికి డబ్బులు ఎక్కడివన్న ఆయన.. ఎన్నికల్లో ఓట్లు కోసం మాత్రం సుందర నంద్యాలగా చేస్తాననడం మోసపూరిత నైజానికి అద్దం పడుతుందన్నారు. నంద్యాలలో టీడీపీ గెలవకపోతే అభివృద్ధి పథకాలు నిలిపివేస్తామని, రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు.

చంద్రబాబుకు మతి చలించింది

నంద్యాలలో టీడీపీ ఓటమి భయంతో చంద్రబాబుకు మతి చలించిందని, అర్థంలేని మాటలు మాట్లాడుతున్నారని జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. నంద్యాల ఎన్నిక ఆపేయాలని చంద్రబాబు పదేపదే అనడం వెనుక తన ఓటమిని ఒప్పుకున్నట్లేనని తెలిపారు. ప్రజలు టీడీపీపై విసుగుచెందారని, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో పరాజయం తప్పదన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పెదపాటి డాక్టర్‌బాబు, జిల్లా కమిటీ కార్యదర్శి వలవల వెంకట్రాజు, వలవల రాజా, చల్లమళ్ల సుజీరాజు, ఎంపీటీసీ సభ్యుడు కోండ్రపు ముత్యాలు పాల్గొన్నారు.

అర్చక సమావేశం విజయవంతం చేయండి

ఐ.పోలవరం (ముమ్మిడివరం) : పెదపూడి మండలం జి.మామిడాడలో ఈనెల 22న జరిగే ఏపీ ఆదిశైవ (అర్చక) సంఘ సమావేశం విజయవంతం చేయాలని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు యనమండ్ర సత్యసీతారామశర్మ పిలుపునిచ్చారు. మురమళ్లలో ఆయన ఆదివారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. సమావేశానికి జిల్లా నలుమూలల నుంచేకాక రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి అనేక మంది అర్చకులు వస్తున్నారన్నారు. ఈ సమావేశం ద్వారా మన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు.

రాజమహేంద్రవరం డైరీ

నేడు ప్రజావాణి

కోటగుమ్మం : స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ వి.విజయరామరాజు హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ కార్యక్రమం జరుగుతుంది.

23న 'సుందరకాండ' ఆవిష్కరణ

రాజమహేంద్రవరం కల్చరల్ : పాత్రికేయుడు దీక్షితుల సుబ్రహ్మణ్యం రచించిన సీతారామ కథాసుధ– సుందరకాండ గ్రంథావిష్కరణసభ ఈనెల 23వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఆనం రోటరీ హాలులో జరుగుతుంది. సమన్వయ సరస్వతి సామవేదం షణ్ముఖ శర్మ గ్రంథాన్ని ఆవిష్కరిస్తారు. భాగవత విరించి డాక్టర్ టీవీ నారాయణరావు గ్రంథసమీక్ష నిర్వహిస్తారు. రాష్ట్రదేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

క్రైం కార్నర్

ఆటో ఢీకొని వృద్ధుడి మృతి

రాజమహేంద్రవరం క్రైం : ఆటో ఢీ కొన్న సంఘటనలో వృద్ధుడు మృతి చెందాడు. సుభాష్ నగర్‌కు చెందిన సింహాచలం (60) శుక్రవారం ఉదయం కోరుకొండ రోడ్డులోని బ్రదరన్ చర్చి వద్ద రోడ్డు దాటుతున్నాడు. ఆ సమయంలో వేగంగా వచ్చిన ఆటో ఢీ కొంది. తీవ్రగాయాలపాలైన వృద్ధుడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

వెండి వస్తువుల చోరీ

మల్లయ్యపేటకు చెందిన పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్ ఆగస్టు 15వ తేదీన దేవీచౌక్‌లో పెళ్లికి హాజరయ్యారు. పెళ్లితంతు ముగిసిన తర్వాత దేవీచౌక్ నుంచి మల్లయ్యపేటకు ఆటోలో పెళ్లికుమార్తె, పెళ్లి కుమారుడు, బంధువులతో వెళ్లారు. వెండి వస్తువులు ఉన్న బ్యాగును మర్చిపోయి దిగిపోయారు. అయితే వెంటనే తేరుకుని ఆటోడ్రైవర్‌ను పిలిచినా వేగంగా ఆటో వెళ్లిపోయింది. ఈ మేరకు పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్ త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాగులో 5.75 గ్రాముల వెండి వస్తువులు ఉన్నాయన్నారు.

పేకాడుతున్న తొమ్మిది మంది అరెస్టు

అర్బన్ జిల్లా ఎస్పీ బి.రాజకుమారికి వచ్చిన సమాచారం మేరకు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ బి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఏజీఎస్ పార్టీ ఎస్సై శివాజీ, సిబ్బంది ఆదివారం తాడితోటలోని ఒక ఇంట్లో జరుగుతున్న పేకాట శిబిరంపై దాడి చేశారు. పేకాడుతున్న తొమ్మిది మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.13,500, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మద్యం అమ్ముతున్న ముగ్గురి అరెస్టు


స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ బి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఏజీఎస్ ఎస్సై రాంబాబు, సిబ్బందితో కలిసి జాంపేటలో మోటారు సైకిల్‌పై అక్రమంగా మద్యం అమ్ముతున్న జాంపేటకు చెందిన గోరు సురేష్‌కుమార్, మల్లికార్జుననగర్‌కు చెందిన గోరు రవికిరణ్ కుమార్, మదన్‌సింగ్‌పేటకు చెందిన ఈతకోటి ప్రవీణ్ కుమార్ లను అరెస్ట్ చేశారు. వారి నుంచి 31 మద్యంసీసాలు, రూ 1,650, మోటారు సైకిల్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. కాగా.. నిందితులను గత నెలలో 16వ తేదీన ఇదే ప్రాంతంలో అక్రమంగా మద్యం అమ్ముతుండగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గండేపల్లి : మురారి జాతీయ రహదారిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు రాజమహేంద్రవరానికి చెందిన బలివాడ మహేష్ మోటార్ సైకిల్‌పై జగ్గంపేట వైపు వెళుతున్నాడు. పోలవరం బ్రిడ్జి పనులు చేస్తున్న ప్రదేశం వద్ద సైకిల్‌పై వెళుతున్న గ్రామానికి చెందిన ఉండ్రు దుర్గారావును ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించారు.

బొజ్జ గణపయ్యలు సిద్ధం

- రాజస్థానీల చేతుల్లో తయారీ
- జోరందుకున్న విగ్రహాల విక్రయాలు



12అడుగులు రాధాకృష్ణుల వినాయక విగ్రహం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్) : వినాయక చవితి సందర్భంగా రాజమహేంద్రవరం నగరం, రూరల్ నియోజకవర్గంలో బొజ్జ గణపయ్యల విగ్రహాలు సిద్ధమయ్యాయి. నాలుగు నెలల క్రితం నుంచే రాజస్థానీ కళాకారులు వీటి తయారీలో నిమగ్నమయ్యారు. రూరల్ ప్రాంతంలో హుకుంపేట, ధవళేశ్వరం, వేమగిరి, కడియం, అలాగే రాజమహేంద్రవరం నగరంలో లాలాచెరువులో రాజస్థానీ కళాకారులతో మన ప్రాంతానికి చెందిన కళాకారులు సైతం విగ్రహాలను తయారు చేశారు.



వినాయక విగ్రహానికి రంగులు అద్దుతున్న కళాకారుడు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వాడవద్దని మట్టి విగ్రహాలను వినియోగించుకోవాలని అధికారులు చెబుతున్నారు. కానీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మాత్రం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వైపే మొగ్గు చూపుతున్నారు.

అడ్వాన్సులు చెల్లించి..

రెండు అడుగుల నుంచి 20 అడుగుల వరకు విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు రెండు నెలల ముందే విగ్రహాలకు అడ్వాన్సులు చెల్లించి మరీ ఆర్డర్లు చేసుకున్నారు. ఇప్పటికే వినాయక మందిరం, ఉత్సవ పందిళ్ల వద్ద చవితి వేడుకలకు రాటము హుర్తాలను ఉత్సవ కమిటీ సభ్యులు పూర్తి చేశారు. తయారీ ప్రాంతం నుంచి విగ్రహాలు గణపతి మందిరాలకు రెండు, మూడురోజుల్లో చేరనున్నాయి. తుదిదశలో ఉన్న విగ్రహాలకు కళాకారులు రంగులను అద్దుతున్నారు. విగ్రహాల తయారీదారుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈఏడాది విగ్రహాల తయారీ బాగానే ఉందని, ఆర్డర్లు కూడా బాగానే ఉన్నాయని తెలిపారు.



అమ్మకానికి సిద్ధమైన గణపతి విగ్రహాలు

గాలిలో దీపాల్లా వీధిలైట్ల మీటర్లు

కోటగుమ్మం : వీధి దీపాలకు చెందిన మీటర్లను ఏపీఈపీడీసీఎల్ సంస్థ గాలికి వదిలేసింది. నగరంలో చాలామీటర్లు రక్షణ లేకుండా అధ్వానంగా ఉన్నాయి. ఏవీ అప్పారావు రోడ్డు, జేఎన్ రోడ్డు, తిలక్ రోడ్డు, వీఎల్ పురం, గోకవరం బస్టాండ్, కంబాలచెరువు, జాంపేట, దానవాయిపేట, టీటీడీ కల్యాణ మండపం రోడ్డు.. ఇలా ఎక్కడ చూసినా మూతలు లేకుండా ఉన్న మీటర్లు దర్శనమిస్తాయి. మీటర్లపై మూతలు లేకపోతే వర్షం పడినప్పుడు నీరు చేరి కాలిపోతాయి. సింగిల్ ఫేజ్ మీటర్లు రూ.1200, త్రీ ఫేజ్ మీటర్లు రూ.3500, సిటీమీటర్లు రూ.8 వేలు వరకూ ఉంటాయి. ఉన్న వాటిని కాపాడుకోవడం మానేసి... అవి కాలిపోయిన తరువాత వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేస్తున్నారు.



జేఎన్ రోడ్డు సంగీత వెంకటరెడ్డి వీధిలో మీటరు

సాక్షి.. సినిమా



స్వామి : జయ జానకి నాయక
శ్యామల :నేనే రాజు నేనే మంత్రి
ఊర్వశి : నిన్నుకోరి
సూర్య : నేనే రాజు నేనే మంత్రి
సూర్యమినీ : ఆన్‌బెల్‌క్రియేషన్
అశోక : నేనే రాజు నేనే మంత్రి
నాగదేవి : లై
కుమారి : ఫిదా
అనుశ్రీ సినిమాస్ : లై
గీతాఅప్సర:జయ జానకి నాయక
శ్రీశివజ్యోతి :జయ జానకి నాయక
రాజా : లై
రంభ : ఆనందబ్రహ్మ
మేనక : ఆన్‌బెల్‌క్రియేషన్

ధవళేశ్వరం

మురళీకృష్ణ :నేనే రాజు నేనే మంత్రి

నామవరం

వీఎస్ మహల్ : ఫిదా

కడియం

విజయ : జయ జానకి నాయక
వెంకటసూర్య: నేనే రాజు నేనే మంత్రి

హ్యాపీసండే





విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం



రాజమహేంద్రవరంలోని పుష్కరఘాట్‌లో ఆదివారం హ్యాపీసండే కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. నగరంలోని యువత, విద్యార్థులు ఉల్లాసంగా గడిపారు. వివిధ పాఠశాల విద్యార్థుల నృత్యాలు అలరించాయి. వీటిలో ఉత్తమ ప్రదర్శనలు నిర్వహించిన విద్యార్థులకు కార్పొరేటర్ కొమ్మ శ్రీనివాస్ దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ సూపర్ వైజర్ పి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

– కంబాలచెరువు

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా! లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించండి 99664 74046 96666 07726 99513 89666
Tollfree : 1800 270 1083 (7am - 8pm)
సాక్షి తెలుగు దినపత్రిక
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
సంప్రదించండి 9010224454

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్పిర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఉష్ణ పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టెండాన్స్
2) టెండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) శోషరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) ప్రైవన్నీ

25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింపోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ప్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థ్రోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) ఫైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరుసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్‌లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్సిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియేసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భావానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I.
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

తూర్పుగోదావరి | సోమవారం | ఆగస్టు | 21 | 2017 సాక్షి

How many persons are there..



K.M. Jaya Rao

Subject Expert,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.

IBPS RRB Special Reasoning

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?

1) A	Pari	White
2) P	Chinna	Blue
3) R	Viru	Violet
4) O	Fani	Yellow
5) D	Tillu	Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10th element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2) 2** **3) 4** **4) 1**
5) 4 **6) 1**

(7-12):

Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75

and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):

Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet

13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O


(19 - 22):

19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,
21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?
22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?
The relation between 1©5 and P8Z is as follows:
(3rd from left) 1 © 5 :
+2 +3
(3rd from right) P 8 Z
–2 –3
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6th from left) G 9 A :
–2 –3
(6th from right) £ L ?
+2 +3

లెక్కించండి.. రంగులు వేయండి


ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి



నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?



భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు




మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.





గంగమ్మ, గోదారమ్మల చెట్టపట్టాలు





ఉత్తరాది గంగమ్మ, దక్షిణాది గోదారమ్మలు చెట్టపట్టాలు వేసుకున్నాయి, అక్కడి కాశీ, ఇక్కడి రామేశ్వరం ఒకే వేదికపై ప్రత్యక్షమయ్యాయి. ఉత్తరాది తబలా, సితారాలు- దక్షిణాది వీణావేణువులను సాదరంగా పలకరించాయి. కళలు కలహాలు పెంచుకోవడానికి కాదని, కలుపుకొని సాగడానికేనని ధవళేశ్వరానికి చెందిన రాధాకృష్ణ కళాక్షేత్ర ఆధ్వర్యంలో ఆదివారం ఆనం కళాకేంద్రంలో జరిగిన జుగల్‌బందీ నిరూపించింది. కూచిపూడి, కథక్‌లు పెనవేసుకుపోయి, చెలరేగిపోయి, ప్రేక్షకులకు కనువిందు, వీనుల విందు చేశాయి. కథక్ నాట్యభంగిమలతో హిమాచల్‌ప్రదేశ్ సిమ్లా నుంచి వచ్చిన సౌరభ్ చౌహాన్ అలరిస్తే, కూచిపూడి విన్యాసాలతో గోరుగంతు లక్ష్మీదీపిక ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. హిందుస్థాని, కర్ణాటక సంగీతాలు ఏకవాహినిగా ప్రవహించాయి. - రాజమహేంద్రవరం కల్చరల్

రారా యదువంశ సుధాంబుధి చంద్ర..కీర్తనకు లక్ష్మీదీపిక అభినయం

కూచిపూడి, కథక్‌ల మేలు కలయిక

కూచిపూడి సంప్రదాయంలో గోరుగంతు లక్ష్మీదీపిక ' సర్వం స్థూలతరం, గజేంద్రవదనం' అంటు జతులతో వినాయకకౌత్వం ప్రదర్శించింది. విరహోత్కంఠ నాయిక భర్తకు స్వాగతం చెబుతున్న అభినయనాన్ని కథక్ సంప్రదాయంలో, మాండ్‌రాగంలో గురు రాజేంద్ర గంగానీ రచనకు సౌరభ్ చౌహాన్ హావభావాలు ప్రదర్శిస్తూ అడుగులు వేశాడు.

గోపికా చిత్తాపహరుడు, నందగోపాలుడు శ్రీకృష్ణుని 'రారా యదువంశసుధాంబుధి చంద్ర రారా, రత్నాకర సమ గంభీరా రారా' అంటూ కృష్ణ శబ్దంతో అడుగులు వేస్తూ, లక్ష్మీదీపిక అలరించింది. వెనువెంటనే తీన్‌తాళ్‌లో సాగే రాగానికి కథక్ అభినయంతో సౌరభ్ చౌహాన్ అలరించాడు.

సిద్ధేంద్ర యోగి రచన 'భామనే సత్య భామనే, బంతినే చామంతినే' అంటూ అటు చిరు కోపం, ఇటు కాసింత గర్వం, దర్పం ప్రదర్శిస్తూ ప్రౌఢనాయిక లక్షణాలను ప్రదర్శిస్తూ లక్ష్మీదీపిక చిందులు వేసింది. వెనువెంటనే థిల్లానా అంశంతో సౌరబ్ చౌహాన్ ప్రదర్శించిన హావభావాలు, లయబద్ధంగా వేసిన అడుగులు ఆకట్టుకున్నాయి.

మహాభారతంలో సైరంధ్రి భీమసేనుని కీచక వధకు పురికొల్పే అంశాన్ని లక్ష్మీదీపిక ప్రదర్శించింది. మేఘరాగంలో సౌరభ్ చౌహాన్ కథక్ అభినయనం ప్రదర్శించాడు. జాతి సమైక్యతను ప్రతిబింబించే రీతిలో ఇరువురు కళాకారులు జాతీయపతాకంతో వందేమాతరం ఆలపించడంతో ప్రదర్శన ముగిసింది.

ముందుగా ఆంధ్రప్రదేశ్ ఆస్థానశిల్పి రాజకుమార్ ఉడయార్ జ్యోతిప్రకాశనంతో కార్యక్రమం ప్రారంభమయింది. సౌరభ్ చౌహాన్, గోరుగంతు లక్ష్మీదీపికలను రాధాకృష్ణ కళాక్షేత్ర నిర్వాహకులు సత్కరించారు. సంస్థ వ్యవస్థాపకుడు గోరుగంతు బదరీనారాయణ మాట్లాడుతూ గాత్రం, వాయిద్యాలతో జుగల్‌బందీ గతంలో జరిగినా, నృత్యరూపంలో ఇదే నాట్యచరిత్రలో తొలిప్రయోగమని అన్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రేక్షకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గోరుగంతు నారాయణ, ఉమా జయశ్రీ దంపతులను, వారి కుమార్తె లక్ష్మీ దీపికను సౌరభ్ చౌహాన్ సత్కరించారు.

ఒకే వేదికపై కథక్, కూచిపూడి సమ్మేళనం ప్రదర్శిస్తున్న లక్ష్మీదీపిక, సౌరభ్ చౌహాన్

తైక్వాండోలో 32 మందికి బ్లాక్‌బెల్ట్



సర్టిఫికెట్లు సాధించిన విద్యార్థులతో జిల్లా తైక్వాండో అసోసియేషన్ సభ్యులు

భానుగుడి(కాకినాడ) : స్థానిక పైడా ఆండాళ్ళమ్మ కళాశాలలో ఆదివారం జిల్లా తైక్వాండో క్రీడాకారుల ప్రదర్శన అంశాల పరిశీలన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఇందులో భాగంగా గతేడాది సెప్టెంబరులో బ్లాక్‌బెల్ట్ కోసం నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 32 మందికి పైడా విద్యాసంస్థల చైర్మన్ పైడా ప్రసాద్ సర్టిఫికెట్లు బహూకరించారు. తైక్వాండో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అర్జునరావు మాట్లాడుతూ ఏకకాలంలో 32 మంది వివిధ కేటగిరీల్లో ఉత్తీర్ణత సాధించడం ఇదే ప్రథమమన్నారు.

హేతువాదమంటే ఇంగిత జ్ఞానమే

రాష్ట్ర హేతువాద సంఘం సభలో వక్తలు



ప్రసంగిస్తున్న రాష్ట్రహేతువాద సంఘం ప్రధాన కార్యదర్శి ఊట్ల రంగనాయకులు

రాజమహేంద్రవరం కల్చరల్ :

హేతువాదమంటే ఇంగిత జ్ఞానమేనని ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం ప్రధాన కార్యదర్శి ఊట్ల రంగనాయకులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం ద్వితీయ వార్షికోత్సవ సభ ఆదివారం స్థానిక ఎన్జీవోహోంలో జరిగింది. మనిషి పుట్టుకతోనే హేతువాది, పుట్టుకతోనే ప్రశ్నించేతత్వం అలవడుతుందని ఆయన అన్నారు. దేవుడు ఉన్నా, లేకపోయినా, మనిషి అనేవాడు ఉన్నాడు, మనిషి కేంద్రంగా ఉన్న సమాజాన్ని మనం నిర్మించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర హేతువాద సంఘం అధ్యక్షుడు నార్నె వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ తాయెత్తులతో జీవితాలు మారవని, రంగురాళ్ళు, దేవతాయంత్రాలు, సంఖ్యాశాస్త్రం పేరుతో పేర్లు మార్చుకోవడం మూఢనమ్మకాలని అన్నారు. వాస్తు, జ్యోతిషాలు మూఢనమ్మకాలని, చదువులు మనలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచాలని అన్నారు. గారడీపనులు చేసేవారి పనులే బాబాలు చేస్తారని అన్నారు. 1962లో అష్టగ్రహకూటమి వస్తుందని, సర్వనాశనమవుతుందని జ్యోతిషవేత్తలు హడలగొట్టారు, చివరికి ఏమీ కాలేదని ఆయన గుర్తు చేశారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా హేతువాద సంఘం అధ్యక్షుడు డాక్టర్ చైతన్యశేఖర్ మాట్లాడుతూ ప్రజల్లో హేతువాదం పట్ల చైతన్యం కలిగించడానికే సభను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రాష్ట్ర హేతువాద సంఘం మాజీ అధ్యక్షుడు పెన్మెత్స సుబ్బరాజు 'విశ్వంలో మనిషి స్థానం-ప్రస్థానం', ప్రధాన కార్యదర్శి అలా ఆదినారాయణ 'జీవం-ఖగోళ అన్వేషణ', రచయిత డాక్టర్ పసల భీమన్న 'లౌకికతత్వం-మానవవాదం' అనే అంశాలపై ప్రసంగించారు. అనంతరం సర్వసభ్య సమావేశం జరిగింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, సాహిత్యపీఠం డీన్ ఆచార్య ఎండ్లూరి సుధాకర్, వెలమాటి సత్యనారాయణ, పలువురు హేతువాదులు కార్యక్రమానికి హాజరయ్యారు.

SAKSHI MEDIA GROUP
www.sakshi.com

'సాక్షి' ఆధ్వర్యంలో భీమవరంలో
క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక

భీమవరం: క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక సెప్టెంబర్ 3వ తేదీన భీమవరంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా సమితి, A.S.R. నగర్, భీమవరంలో నిర్వహించనున్నారు. క్షత్రియ సామాజిక వర్గంలో వివాహ సంబంధాలు చూసుకోవడం సులభతరం చేయడానికి ఈ పరిచయ వేదిక మీకు ఎంతో ఉపయోగకరం. తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఈ వేదికలో పాల్గొనాలనుకునే తల్లిదండ్రులు ఆగస్టు 29వ తేదీలోపు సాక్షి కార్యాలయంలో వధూవరుల వివరాలు, ఫొటోతోపాటు రూ. 1300/-లు చెల్లించి నమోదు చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి వధూవరుల ఫొటో, వివరాలతో ఉన్న CD అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన

ఫోన్ నంబరు: 9010203717.

ఘనంగా వీరేశ్వరునికి లక్ష రుద్రాక్షార్చన



ఐ.పోలవరం (ముమ్మిడివరం): మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం లక్ష రుద్రాక్షార్చన వైభవంగా జరిగింది. ఆలయ అర్చకస్వామి యనమండ్ర సత్య సీతారామ శర్మ ఆధ్వర్యంలో పలువురు పండితులతో తొలుత రుద్రాక్షలను వృద్ధ గౌతమీ గోదావరిలో సంప్రోక్షణ, ఆలయంలో ఏకాదశ రుద్రాభిషేకం, మారేడు దళాలతో బిల్వార్చన, కాశీ నుంచి తెచ్చిన రుద్రాక్షలతో రుద్రాక్షార్చన నిర్వహించారు. అనంతరం స్వామి వారిని, అమ్మవారిని రుద్రాక్షలతో అలంకరించారు. ఆలయ చైర్మన్ జంపన భీమరాజు, ఈవో వై.సత్యనారాయణ, పాలకమండలి సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం

పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...

నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్థోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.

ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా॥ 8.00 గం.ల వరకు)

వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.

ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...
SAKSHI


పెద్ద బ్రష్‌తో సైజింగ్ చేస్తున్న చేనేత కార్మికులు

- కళతప్పిన చేనేతలు
- వలసపోతున్న నేత కార్మికులు
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో వీధిన పడిన కుటుంబాలు

ఒకప్పుడు చేనేత గ్రామాల్లో సంగీతంలా మగ్గం చప్పుళ్లు వినిపించేవి. ఏ ఇంటి గడపతొక్కినా..రంగురంగుల దారపు కండెలు, రకరకాల చీరలతో వాకిళ్లు కళకళలాడుతుండేవి. ప్రస్తుతం ఆ మగ్గాలు సడిలేక మూగబోయాయి. నేతన్నలు కూలీలుగా మారిపోతున్నారు. ఆదరించాల్సిన ప్రభుత్వం చేతులెత్తేసింది.బకాయిలు అందక, కుటుంబం పోషణ బరువై నేతన్నలు పొట్ట చేతపట్టుకుని వలసలు వెళ్లిపోతున్నారు.

కష్టాల కలనేత

రామచంద్రపురం :

రెండేళ్ల క్రితం వరకు జిల్లాలో 17 వేల నుంచి 20 వేలకు చేనేత మగ్గాలున్నాయి. ఒక్కో మగ్గంపైనా సుమారుగా నలుగురు ఆధారపడి జీవనాన్ని సాగిస్తుండేవారు. అంటే జిల్లాలో సుమారుగా 80 వేల మంది చేనేత కార్మికులుండేవారు. ఈ చేనేత కార్మికులు 50 చేనేత సహకార సంఘాలుగా ఏర్పడి జిల్లాలో ప్రతియేటా రూ.30 కోట్ల వస్త్రాలను తయారు చేస్తున్నారు. ప్రతి సంఘంలోను 150 నుంచి 1200 మంది సభ్యుల వరకూ ఉన్నారు. 2008లో చేనేత పరిశ్రమను ఆదుకునేందుకు దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి చేనేత సహకార సంఘాలకు పావలా వడ్డీ రాయితీని అమలు చేస్తూ జీఓను జారీ చేశారు. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన రుణ మాఫీ పథకం ద్వారా జిల్లాలో 50 చేనేత సహకార సంఘాలకు అప్పట్లో రూ.10.80 కోట్లు రుణాలను మాఫీ చేశారు. అనంతరం ప్రభుత్వాలు చేనేతలకు రుణమాఫీ చేస్తామని చెప్పినా అది అమలులో సాధ్యం కాలేదు. కాగా ఈ ఏడాది జనవరి నాటికి జిల్లాలో చేనేతలు ఆప్కోకు అందించిన వస్త్రాలకు తాలూకా బకాయిలు రూ.9 కోట్లు వరకు రావాల్సి ఉంది. సంఘాల వర్కింగ్ కాపిటల్స్ బ్లాక్ అయ్యి మగ్గాలు మూతపడే పరిస్థితి ఏర్పడింది.

నష్టాల ఊబిలో నడవలేక....

నేత నేసిన వస్త్రాలకు సరైన ధరలు లేకపోవడం, ప్రభుత్వం తీసుకున్న వస్త్రాలకు సొమ్ములు రాకపోవడం వెరసి నేతన్న వేరే వృత్తి వ్యాపారాల్లోకి వెళ్లిపోతున్నాడు. ఒకరు తాపీ పనిచేస్తుంటే..మరొకరు బట్టల మూట కట్టుకుని ఊరూరా తిరుగుతున్నారు. ఇంకొకరు హోటల్‌లో పనిచేస్తున్నాడు. రోజంతా నేత నేసినా కనీసం వంద రూపాయలు కూడా గిట్టుబాటు కాకపోవడంతో మహిళలు సైతం వ్యవసాయ కూలి పనులకు వెళ్లిపోతున్నారు. ఇలా జిల్లాలో రెండేళ్ల క్రితం సుమారుగా 80వేల మంది మగ్గాలు నేసే కార్మికులంటే ప్రస్తుతం 40శాతం మంది వరకు అంటే 32 వేల మంది చేనేత కార్మికులు వృత్తిని విడిచిపెట్టారు.


చక్రం తిప్పుతూ నూలు ఒడుకుతున్న మహిళ


సైజింగ్ చేసిన నూలును మగ్గంపై పాత దారాలకు ముడివేస్తున్న చేనేత కార్మికుడు


తయారైన చీరను అందంగా మడత పెడుతున్న చేనేత కార్మికులు

జిల్లాలో చేనేత మగ్గాలు	17,000-20,000
చేనేత సంఘాలు	50
నేత కార్మికులు	80,000
వృత్తిని విడిచిపెట్టిన వారు	40 శాతం
ఏటా వస్త్ర తయారీ విలువ	రూ.30 కోట్లు
ఆప్కో బకాయిలు	రూ.9 కోట్లు

కడుపు మాడ్చుకోలేక

చేనేత వృత్తి కడుపు నింపకపోవటంతో ద్రాక్షారామలో ఒక హోటల్‌లో సర్వర్‌గా పనిచేస్తున్నాను. గతంతో కుటుంబమంతా నేత నేసినా పోషణ ఉండేదికాదు. ఇక చేసేది లేక ఇలా వేరే పని చేయాల్సి వస్తుంది.

– సత్తిబాబు, ఆదివారపుపేట


హోటల్‌లో సర్వర్‌గా పనిచేస్తున్న సత్తిబాబు

రెండేళ్లుగా హోటల్‌లో పనిచేస్తున్నా..

కుటుంబం అంతా కష్టపడి నేత పని చేసినా వచ్చేది రోజుకు రూ. 200 మాత్రమే. పెరిగిన ఖర్చులకు ఆదాయం సరిపోక చేనేత వృత్తిని మానేసి రెండేళ్లుగా ద్రాక్షారామ బృందావనం హోటల్‌లో పనిచేస్తున్నాను. అదే హోటల్‌లో గతంలో చేనేత కార్మికులుగా పనిచేసిన వారు మరో నలుగురు కూడా పనిచేస్తున్నారు.

–ఇనుమర్తి భద్రరావు, ఆదివారపుపేట


ద్రాక్షారామలోని ఒక హోటల్‌లో పనిచేస్తున్న చేనేత కార్మికుడు ఇనుమర్తి భద్రరావు



భవన నిర్మాణ కార్మికుడిగా

మగ్గాలపై వస్త్రాలు నేయడమే తప్ప వేరే పనంటూ తెలీదు. భార్యాభర్తలు ఎంత కష్టపడినా నెలకు సంపాదన రూ. 4వేలకు మించడం లేదు. దీంతో వృత్తిని నమ్ముకుని బతకలేక తాపీ మేస్త్రీ వద్ద కూలీ పనికి వెళిపోతున్నాను. రెండేళ్ల క్రితమే మగ్గం నేయడం మానేశాను.

–అల్లక శ్రీను, ఆదివారపు పేట


నేత నుంచి కూలికి..



గత 30 ఏళ్లుగా చేనేత మగ్గం ద్వారా వస్త్రాలు నేస్తూ కుటుంబాన్ని పోషించాను. అయితే మూడేళ్లుగా పరిస్థితి మారిపోయింది. ఆదుకునే వారు లేకుండా పోయారు. దీంతో పొట్ట చేత పట్టుకుని కూలీ చేసుకుని బతుకుతున్నాం.

– ఇనుమర్తి రఘుబాబు, ద్రాక్షారామ

వలస వెళ్లిపోయాం



చేనేత ద్వారానే బతకడం భారం కావడంతో ఏడాది క్రితం హైదారాబాద్‌లో బట్టల షాపులో పనిచేసేందుకు నాతో పాటుగా మరో 20 మంది వరకు వలస వెళ్లిపోయాం ఏడాది పాటు పనిచేశాం. అక్కడ ఇమడ లేక ఖర్చులు అధికంగా ఉండడంతో వెనుకకు వచ్చేశాం. వ్యవసాయ కూలీ పనిచేసుకుంటున్నాం.

–అల్లక బాలయోగి, ద్రాక్షారామ

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే..



ఆప్కో అధికారుల నిర్లక్ష్యం మూలంగా చేనేత రంగం నేడు కుదేలైంది. కేంద్రం ప్రవేశపెట్టిన జీఎస్టీ మూలంగా పూర్తిగా మూతపడే దారుణ స్థితికి చేనేత పరిశ్రమ చేరుకుంటుంది. మూడేళ్లుగా చేనేత సంఘాలకు ఆప్కో ద్వారా చిలపనూళ్లకు 10శాతం సబ్సిడీతో అందించాల్సి ఉంది. అయితే ఆర్థిక ఇబ్బందుల నెపంతో ఆప్కో పట్టించుకోలేదు. దీంతో ఆప్కో కేవలం 35.21లక్షల కేజీల నూలు మాత్రమే వినియోగించింది. మిగిలిన 156.79 లక్షల కేజీల నూలును వినియోగంచనందున రాష్ట్ర చేనేత పరిశ్రమ రూ.47 కోట్లు కేంద్ర సబ్సిడీని నష్టపోయింది. కేంద్రం అమలు చేసే మార్కెటింగ్ కన్సెంటివ్ పథకంలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా అయిదేళ్ల కాలంలో రాష్ట్ర చేనేత సహకార సంఘాలు సుమారుగా రూ.35 కోట్లు పొందలేకపోయాయి. ఆరోగ్యబీమా పథకంలో క్లైయింలు పరిష్కారం కాక రూ. 200 కోట్లు నష్టపోవాల్సి వచ్చింది. దీంతో నేత కార్మికులు వృత్తిని వదిలి వెళ్లిపోతున్నారు. జిల్లాలో 40వేల మందికి పైగా మగ్గాలు వదిలేశారు. ప్రభుత్వాలు ఆదుకుంటేనే కానీ పూర్వ వైభవం తిరిగిరాదు.

– దొంతంశెట్టి విరూపాక్షం, రాష్ట్ర చేనేత సహకార సంఘాల సమాఖ్య చైర్మన్, హసన్‌బాద, రామచంద్రపురం మండలం

కార్పొరేషన్ ఎన్నికలు

ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

వైఎస్సార్‌సీపీ నేత విజయసాయిరెడ్డి


సమావేశానికి హాజరైన వివిధ నియోజకవర్గాల కో-ఆర్డినేటర్లు, కార్పొరేటర్ అభ్యర్థులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల కోర్‌కమిటీ సభ్యులు, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి. చిత్రంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి, మాజీ మంత్రులు ధర్మాన ప్రసారావు, బొత్స సత్యనారాయణ, మోపిదేవి వెంకటరమణ, పార్థసారథి, ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, పార్లమెంట్ కో-ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, సిటీ కో-ఆర్డినేటర్ ముత్తా శశిధర్ తదితరులు

కాకినాడ :

కార్పొరేషన్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి కోరారు. స్థానిక ఎస్వీఎన్ ఫంక్షన్ హాలులో ఆదివారం సాయంత్రం పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఉభయగోదావరి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, కృష్ణా జిల్లాల సమన్వయకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు అధ్యక్షత వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయసాయిరెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఎంతో ఆదరణ కనిపిస్తోందన్నారు. తెలుగుదేశం పాలనపై ప్రజలు విసిగిపోయారని, తిరిగి వైఎస్ హయాంలోని స్వర్ణయుగాన్ని కోరుకుంటున్నారని అన్నారు. అది జగన్‌మోహన్‌రెడ్డి వల్ల మాత్రమే సాధ్యమన్న విశ్వాసం ప్రజల్లో కనిపిస్తోందన్నారు. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికలను ప్రతి అభ్యర్థి ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల్లో సునాయాసంగా విజయం సాధించగలమన్న పరిస్థితి కనిపిస్తోందన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిపై వైఎస్ఆర్‌సీపీ జెండా ఎగరవేయాలని, అన్ని డివిజన్లలో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మాట్లాడుతూ అధికార పార్టీ ప్రలోభాలు, దౌర్జన్యాలకు పాల్పడే అవకాశం ఉన్నందున పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ కాకినాడ అభివృద్ధికి స్పష్టమైన అజెండాను తయారు చేసి మ్యానిఫెస్టోతో ప్రజల్లోకి వెళ్ళాలని సూచించారు. కాకినాడ పార్లమెంట్ స్థానం కో–ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్ మాట్లాడుతూ కాకినాడలో డంపింగ్‌యార్డు, డ్రైనేజీ సమస్యలతోపాటు ప్రజల కనీస అవసరాలైన మంచినీటిని కూడా పూర్తిస్థాయిలో అందించలేకపోతున్నారని అధికార పార్టీపై మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ఏ డివిజన్‌లో చూసినా ప్రజల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి మంచి ఆదరణ కనిపిస్తోందన్నారు. మరో కో–ఆర్డినేటర్ ముత్తా శశిధర్ మాట్లాడుతూ జాతీయ ప్లీనరీలో ప్రకటించిన నవరత్న పథకాలు, టీడీపీ వైఫల్యాలు పార్టీని విజయపథం వైపు నడిపించగలవన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు మోపిదేవి వెంకటరమణ, కె.పార్థసారథి, కొప్పన మోహనరావు, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన వేణు, ఎమ్మెల్యేలు చిర్ల జగ్గిరెడ్డి, దాడిశెట్టి రాజా, వంతల రాజేశ్వరి, విశ్వాసరాయి కళావతి, రాజన్న దొర, రక్షణనిధి, ముత్యాల నాయుడు, గిడ్డి ఈశ్వరి, కంబాల జోగులు, కోన రఘుపతి, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, పి.బాలరాజు, పెండెం దొరబాబు, ముదునూరి ప్రసాదరాజు, గొల్ల బాబూరావు, కరణం ధర్మశ్రీ,, మళ్ల విజయప్రసాద్, ధర్మాన కృష్ణదాస్, జిల్లాలోని వివిధ నియోజకవర్గాల కో–ఆర్డినేటర్లు తోట సుబ్బారావునాయుడు, బొంతు రాజేశ్వరరావు, కొండేటి చిట్టిబాబు, పర్వత ప్రసాద్, ముత్యాల శ్రీనివాస్, పితాని బాలకృష్ణ, ఆకుల వీర్రాజు, గిరిజాల బాబు, డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, జడ్పీ ప్రతిపక్ష నేత సాకా ప్రసన్నకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టిబత్తుల రాజబాబు, ముమ్మిడివరం ఫ్లోర్‌లీడర్ కాశి మునికుమారి, విశాఖజిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్, రాష్ట్ర కార్యదర్శులు కర్రి పాపారాయుడు, మిండకుదిటి మోహన్, కర్రి నారాయణరావు, చెల్లుబోయిన శ్రీను, వట్టికూటి రాజశేఖర్, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లి రాజబాబు, రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి ఫరూక్, జిల్లా మహిళా, ప్రచార కమిటీ అధ్యక్షులు కొల్లి నిర్మలాకుమారి, సిరిపురపు శ్రీనివాసరావు, ఉభయగోదావరి, కృష్ణ, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కో–ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

పగలంతా ప్రచారం

రాత్రిళ్లు వ్యూహాలు.. సమాలోచనలు

ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో అభ్యర్థులు

మండపేట :

ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న నగర పాలక సంస్థ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. పోలింగ్‌కు మరో వారం రోజులు మాత్రమే గడువుండటంతో అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. పగలంతా ప్రచారాన్ని హోరెత్తిస్తూ, రాత్రి సమయాల్లో తమ అనుచరులతో కలిసి గెలుపుకోసం వ్యూహాలు, సమాలోచనలు చేస్తున్నారు. పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో ఎన్నికల ప్రచారం మరింత జోరందుకుంటోంది. ఈనెల 29వ తేదీన పోలింగ్ జరుగనుండగా 44 గంటల ముందే ప్రచారాన్ని నిలిపివేయాల్సి ఉండటంతో 26వ తేదీ రాత్రి వరకు మాత్రమే అభ్యర్థులకు ప్రచారం చేసుకునే వీలుంది. ప్రచారానికి మరో ఐదు రోజులు మాత్రమే గడువుండటంతో ఎక్కడ చూసిన ప్రచార కోలాహలం కనిపిస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గత నాలుగు రోజులు పాటు వర్షాలు కురుస్తుండగా కొందరు గొడుగుల సాయంతో ప్రచారం చేస్తుండగా, మరికొందరు తెరిపిచ్చాక ప్రరాచం చేస్తున్నారు. వర్షం కారణంగా వెంట వచ్చే మద్దతుదారులు పెద్దగా ఉండక పలు డివిజన్లలో అభ్యర్థులు అవస్థలు పడాల్సి వస్తోంది. 48 డివిజన్ల పరిధిలో ప్రధాన రాజకీయ పక్షాలతో పాటు ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు కలిపి మొత్తం 241 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. ఎవరికి వారు తమతమ గుర్తులను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. డివిజన్ అభివృద్ధి కోసం తమకు పట్టం కట్టాలని ఓటర్లను కోరుతున్నారు. పగలంతా ప్రచారంలో మునిగి తేలుతూనే, గెలుపుకోసం సామాజికవర్గ నేతలు, స్థానిక నేతలతో సమావేశాలు, సమాలోచనలు చేస్తూ బిజీబిజీగా గడుపుతున్నారు. ఓటరు జాబితాలు దగ్గర పెట్టుకుని ఏఏ వీధుల్లో తమకెన్ని ఓట్లు పడతాయి లెక్కలు వేస్తున్నారు. వ్యతిరేకత ఉన్న ప్రాంతాల్లో డబ్బులు ఖర్చు చేసి ఓట్లు పొందేందుకు వ్యూహరచనలు చేస్తున్నారు. తమ సొంత ఓట్లను కాపాడుకోవడంతో పాటు, ప్రత్యర్థి ఓట్లను కొల్లగొట్టడంపైనే ప్రధానంగా దృష్టిసారిస్తున్నారు.

కుశలప్రశ్నలు...

ఆత్మీయ పలకరింపులు


34వ డివిజన్ అభ్యర్థిని పసుపులేటి వెంకటలక్ష్మిని ఓటు వేసి గెలిపించాలని వృద్ధురాలిని కోరుతున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. విజయసాయిరెడ్డి


ఎన్నికల ప్రచారంలో భాగంగా బ్యాంకు పేటలో ఓ చిన్నారిని ముద్దాడుతున్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

- పింఛన్లు, స్థానిక సమస్యలపై ఆరా
- ఎన్నికల ప్రచారంలో ఆకట్టుకున్న విజయసాయిరెడ్డి

కాకినాడ :

ఏమ్మా ఎలా ఉన్నారు ? పింఛన్లు సక్రమంగా వస్తున్నాయా? డ్రెయిన్లు, మంచినీటి సమస్యలు పరిష్కరిస్తున్నారా? అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి కాకినాడ 34వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ప్రజలతో మమేకమయ్యారు. కుశల ప్రశ్నలు వేస్తూ ఆత్మీయ పలకరింపులతో ఆదివారం సాయంత్రం మూడున్నరగంటల పాటు 34వ డివిజన్ అభ్యర్థి పసుపులేటి వెంకటలక్ష్మికి మద్దతుగా ఆయన చిన్న చిన్న సందుల్లో కూడా ప్రచారం సాగించారు. ప్రతి ఇంటి వద్ద ఆగి చిరునవ్వుతో పలుకరిస్తూ తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలంటూ విజ్ఞప్తి చేశారు. వృద్ధులు, మహిళలను ఆత్మీయ పలుకరింపులతో స్థానిక సమస్యలపై ఆరా తీస్తూ ప్రచారం సాగించారు. దారిలో తారసపడిన చిన్నారులను ఎత్తుకుని ముద్దాడారు. పేద వర్గాల పూరిళ్ళల్లోకి కూడా వెళ్ళి యోగక్షేమాలను తెలుసుకున్నారు. డివిజన్‌లోని బ్యాంక్‌పేట, శేషబ్‌గల్లీ, రెడ్డిగారికాలనీ, చిన్నవీధి, హబద్‌నగర్ ప్రాంతాల్లోని గడపగడపకు ఆయన వెళ్ళారు. పలు చోట్ల విజయసాయిరెడ్డికి మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. ప్రధానంగా వృద్ధులు, పేదవర్గాలతో ఆయన ఆత్మీయ పలుకరింపులతో ఆకట్టుకున్నారు. త్వరలోనే వైఎస్ స్వర్ణయుగం మళ్ళీ వస్తుందని, అధైర్యపడవద్దంటూ అందరికీ భరోసానిచ్చారు. పేద వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ధైర్యం చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపర్చి కార్పొరేషన్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజయసాయిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ధర్మాన కృష్ణదాస్, పార్టీ నాయకులు పసుపులేటి చంద్రశేఖర్ తదితరులున్నారు.